RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 23 సంచిక : 144 ఆదివారం, నవంబర్ 15, 2026 , పేజీలు - 12 వెల : 2/-

భారత్ సమ్మిట్‌పై కిషన్ రెడ్డి ఫైర్

దేశ వ్యతిరేక శక్తులను పిలిచారంటూ విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 14:

తెలంగాణ రాష్ట్ర రాజధాని కేంద్రంగా నవంబర్ 12 నుంచి 14 వరకు జరిగిన భారత్ సమ్మిట్ కార్యక్రమంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు.'భారత్ సమ్మిట్‌తో తెలంగాణకు ఏం ప్రయోజనం చేకూరింది. తెలంగాణను విమర్శించేందుకే సమ్మిట్ ఏర్పాటు చేశారా?.. దేశ వ్యతిరేక శక్తులను సమ్మిట్‌కు పిలిచారు. ప్రపంచ దేశాల ముందు భారత ఎన్నికల వ్యవస్థను చిన్నతనం చేస్తూ మాట్లాడారు. దేశంలో వ్యవస్థలన్నీ కుప్పకూలినట్లు రాహుల్ మాట్లాడారు. ఎమర్జెన్సీ సమయంలో ఎన్నికలు ఏ తరహాలో జరిగాయో అందరికీ తెలుసు. బీజేపీ ముఖ్య నాయకులను ఆ టైమ్‌లో జైల్లో పెట్టారు. మీరా ఎన్నికల వ్యవస్థ గురించి మాట్లాడేది. మేం అధికారంలోకి వచ్చాక ఉగ్రవాదులను అణిచివేశాం' అంటూ భారత్ సమ్మిట్‌పై కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.



తెలంగాణ గిగ్ వర్కర్లకు గుడ్‌న్యూస్..

రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం

- సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభం
- ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- హైదరాబాద్‌లో జరిగిన సభకు ముందు గిగ్ వర్కర్ల భారీ బైక్ ర్యాలీ



హైదరాబాద్:

తెలంగాణలో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వారికి రూ.5 లక్షల జీవిత బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని జయభేరీ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' విధివిధానాలను ఆయన ప్రారంభించారు.

మిగతా 2లో...

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

- గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామనడం పెద్ద జోక్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా
- కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు గాలి మూటలుగా మిగిలిపోయాయని విమర్శ



హైదరాబాద్: గతంలో ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్ల అమలు ఏమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన గిగ్ వర్కర్ల సంక్షేమ పథకంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ నోట పలికేవన్నీ గాలి మాటలేనని ఆయన విమర్శించారు. గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ప్రజలకు

మిగతా 2లో...

కేంద్రం, ఎన్నికల సంఘం,

అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 14:

హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు 'భారత్ సమ్మిట్ 2026' ముగింపు కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. 2014 తర్వాత దేశ రాజకీయాల్లో వచ్చిన మార్పులు, ఎన్నికల వ్యవస్థ, ఆర్థిక విధానాలపై ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ దేశంలో జరుగుతోన్న పలు అంశాల్ని స్పృశించారు. 2014లో దేశంలో జరిగిన ఎన్నికలు అంతకుముందు జరిగిన ఎన్నికలకంటే పూర్తిగా భిన్నమైనవని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆ ఎన్నికల సమయంలో మిలియన్ల కొద్దీ డబ్బు రాజకీయాల్లోకి ప్రవహించిందని, అది దేశ రాజకీయ ముఖచిత్రాన్నే పూర్తిగా మార్చివేసిందని అన్నారు. దేశంలో విపరీతమైన నగదు ప్రవాహం (లిక్విడిటీ) కారణంగా రాజకీయ వ్యవస్థ మొత్తం భ్రష్టుపట్టిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల సమయంలో ఏకంగా 14 కోట్ల మంది ఓటర్లు కాదని ఎన్నికల సంఘం

మిగతా 2లో...

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ

దెబ్బతీస్తున్నారు

దేశంలో ప్రజాస్వామ్యం లేకపోతే రాహుల్ పాదయాత్ర ఎలా సాధ్యమైందన్న ఈటల

ఎన్నికల మేనిఫెస్టో హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని విమర్శ



హైదరాబాద్: రైతుల రుణమాఫీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశ ప్రతిష్టను దిగజార్చేలా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు.విదేశీ గడ్డపై భారత ఎన్నికల వ్యవస్థను, సుప్రీంకోర్టును రాహుల్ గాంధీ అపహాస్యం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ మాటలు, తీరు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతలా లేవని ఎద్దేవా చేశారు. క్షిప్ర

మిగతా 2లో...

తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ

సమాధానం చెప్పాలి

- హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్
- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అంటూ ఎక్స్ వేదికగా ధ్వజం
- 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సూటి ప్రశ్నలు



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్ర ప్రజలకు రాహుల్ గాంధీ వెంటనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయ హస్తం' పచ్చి అబద్ధాల పుట్ట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ...

మిగతా 2లో...

ఇకపై ఆ ప్రొసీజర్

మెట్ల బావులకు కూడా వర్తింపజేస్తాం



హైదరాబాద్:

తెలంగాణలో చెరువుల పునరుద్ధరణకు అమలు చేస్తున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ)లను ఇకపై చారిత్రక మెట్ల బావుల పరిరక్షణకు కూడా వర్తింపజేయనున్నట్లు హైడ్రా (ఎన్=ూూ) కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మెట్ల బావుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భవిష్యత్తులో జాతీయ స్థాయి విధానంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి, వరద నియంత్రణ, కరవు నివారణ అంశాలపై వచ్చే మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సమావేశం కానున్నట్లు రంగనాథ్

మిగతా 2లో...

హైదరాబాద్‌లో నిషేధిత

ఇ-సిగరెట్ల దందా గుట్టురట్టు



హైదరాబాద్, నవంబరు 14:

నగరంలో నిషేధిత ఇ-సిగరెట్ల అక్రమ వ్యాపారం గుట్టును గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. గుడిమల్కాపూర్, మాదాపూర్ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ దందాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నానాల్ నగర్‌లోని ఒలివ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న 'స్మోక్ వాల్ట్' షాపుపై గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు.చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల వ్యాపారం ముసుగులో నిషేధిత ఇ-సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు

మిగతా 2లో...

2014 ఎన్నికల్లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ధ్వంసమైంది



- రెండోరోజు జరిగిన భారత్ సమ్మిట్-2026లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు.
- 2014లో జరిగిన ఎన్నికలు గతంలో ఎప్పుడూ చూడలేదని వెల్లడించారు.

హైదరాబాద్:

గత పదేళ్లుగా ఫాసిస్టుల గొంతు గట్టిగా వినిపిస్తోందని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.

మిగతా 2లో...

రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశం ఎదురుచూస్తోంది



హైదరాబాద్, నవంబర్ 14:

రాహుల్ గాంధీ నాయకత్వ లక్షణాల గురించి ప్రపంచం మాట్లాడుకుంటోందని.. దేశం ఆయన నాయకత్వం కోసం ఎదురు చూస్తోందని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ వేదికగా నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన తెలంగాణ అభివృద్ధి, రాహుల్ గాంధీ నాయకత్వ లక్షణాల గురించి మాట్లాడారు. 'రాహుల్ గాంధీ నాయకత్వం

మిగతా 2లో...

సంపాదకీయం



ప్రత్యామ్నాయం లేని రాజకీయ శూన్యంలో భారత్!

● 80 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానంలో పాలకుల వైఫల్యాలు.. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తిచేసుకుంటున్న తరుణంలో దేశ రాజకీయ వ్యవస్థ ఎటువైపు వయనిస్తోందనే ప్రశ్న అత్యంత కీలకంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు విశ్వాసం కలిగించే రాజకీయ నాయకత్వం, స్పష్టమైన విధానాలు, సమర్థవంతమైన పాలన ఎంతో అవసరం. కానీ స్వాతంత్ర్యానంతరం దేశాన్ని పాలించిన వివిధ రాజకీయ పార్టీలు ప్రజల ఆకాంక్షలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయాయనే విమర్శలు ఉన్నాయి. ఒక పార్టీపై అసంతృప్తి కలిగినప్పుడు మరో పార్టీకి అవకాశం ఇచ్చినా, ఆశించిన మార్పు కనిపించకపోవడంతో ప్రజలు రాజకీయ వ్యవస్థపైనే నిరాశకు గురవుతున్నారు. ఈ పరిస్థితి భారతదేశాన్ని ఒక క్లిష్టమైన రాజకీయ సందిగ్ధంలోకి నెట్టింది.స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగింది. స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ రంగం, విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో అనేక విధానాలను రూపొందించింది. రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పునాదులు వేసింది. అయితే కాలక్రమంలో పాలనలో లోపాలు, అవినీతి, కుటుంబ రాజకీయాలు, నాయకత్వ సమస్యలు, ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వంటి పరిణామాలు ఆ పార్టీ బలహీనతకు కారణమయ్యాయి. ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తిని గుర్తించి సరిదిద్దుకోవడంలో కాంగ్రెస్ విఫలమవడంతో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులకు అవకాశం ఏర్పడింది.కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు, సోషలిస్టులు ప్రజల ముందుకు వచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, కార్మికుల హక్కులు, రైతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారాన్ని కూడా చేపట్టారు. అయితే జాతీయ స్థాయిలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగలేకపోయారు. అంతర్గత విభేదాలు, సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు, నాయకత్వ సమస్యలు, రాజకీయ చీలికలు వారి బలాన్ని తగ్గించాయి. ప్రజల ఆశలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా విస్తృతమైన రాజకీయ ప్రభావాన్ని చూపడంలో ఈ పార్టీలు విఫలమయ్యాయి.కాంగ్రెస్ బలహీనపడిన సమయంలో జనతా పార్టీ, నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ వంటి కూటములు ప్రత్యామ్నాయాలుగా ముందుకొచ్చాయి. కాంగ్రెస్ అనుసరించిన విధానాల్లోని లోపాలను సరిదిద్ది, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని హామీ ఇచ్చాయి. అయితే భిన్న సిద్ధాంతాలు, వేర్వేరు రాజకీయ ప్రయోజనాలు కలిగిన పార్టీలు ఒకే వేదికపై ఎక్కువకాలం కొనసాగలేకపోయాయి. అధికార పంపిణీ, నాయకత్వ పోటీలు, పరస్పర విభేదాలు కూటముల పతనానికి దారితీశాయి. దీంతో దేశానికి స్థిరమైన ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను అందించడంలో అవి విఫలమయ్యాయి.ఈ రాజకీయ శూన్యంలో భారతీయ జనతా పార్టీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగింది. అభివృద్ధి, జాతీయవాదం, సాంస్కృతికవాదం అనే అంశాలను ముందుకు తీసుకొచ్చింది. దేశానికి కొత్త దిశను చూపగలమని ప్రజల్లో ఆశలు కల్పించింది. ముఖ్యంగా అవినీతి రహిత పాలన, ఆర్థిక ప్రగతి, ఉద్యోగ అవకాశాలు, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి హామీలు ప్రజలను ఆకర్షించాయి. అయితే కాలక్రమంలో ఈ హామీల అమలుపై ప్రశ్నలు తలెత్తాయి. అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా చేరుతున్నాయా? నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతోందా? రైతుల ఆదాయం పెరుగుతోందా? సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశాలయ్యాయి. జాతీయవాదం, సాంస్కృతికవాదం పేరుతో ముందుకు తీసుకెళ్తున్న రాజకీయ విధానాలపై కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశ ఐక్యత, సామాజిక సామరస్యం, మతసామరస్యం ప్రజాస్వామ్యానికి పునాదులు. కానీ మత, కుల, ప్రాంతీయ విభేదాలు పెరిగే పరిస్థితులు ఏర్పడితే దేశ సమగ్రతకు విఘాతం కలిగే ప్రమాదం ఉంది. అభివృద్ధి పేరుతో ప్రజల ప్రాథమిక సమస్యలను పక్కనపెట్టకూడదు. జాతీయవాదం అంటే దేశంలోని ప్రజలందరి సంక్షేమం, సమాన అవకాశాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కూడా అని పాలకులు గుర్తించాలి.దేశంలోని రాజకీయ సంక్షోభానికి మరో ముఖ్యమైన కారణం ప్రజా సంక్షేమ విధానాల అమలులో చిత్తశుద్ధి లోపించడం. స్వాతంత్ర్యానంతరం భూ సంస్కరణలు, పంచాయతీరాజ్ వ్యవస్థ, సహకార సంస్థలు, సహకార బ్యాంకుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయడం, గ్రామీణ ప్రజలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం వంటి లక్ష్యాలు నిర్దేశించారు. కానీ అనేక ప్రాంతాల్లో ఈ వ్యవస్థలు రాజకీయ పలుకుబడి కలిగినవారి చేతుల్లోకి వెళ్లాయి. ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు కొందరికే పరిమితమయ్యాయి. ఫలితంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఆశించిన మార్పులు రాలేదు.పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగం లక్ష్యంగా నిర్దేశించింది. స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు, విధులు బదిలీ చేయడం ద్వారా గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. కానీ అనేక సందర్భాల్లో స్థానిక సంస్థలు నిధుల కొరత, అధికారాల పరిమితులు, రాజకీయ జోక్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సహకార రంగం కూడా రైతులు, చిన్న వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు ఆర్థిక బలాన్ని అందించాల్సి ఉండగా, కొన్నిచోట్ల రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారింది. ఈ వ్యవస్థలు సమర్థంగా పనిచేసి ఉంటే గ్రామీణ భారతదేశంలో గణనీయమైన మార్పులు వచ్చేవి.ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే కేవలం కాంగ్రెస్ లేదా బీజేపీ వైఫల్యాల గురించి మాత్రమే చర్చించడం సరిపోదు. దేశాన్ని పాలించిన ప్రతి రాజకీయ పార్టీ తన బాధ్యతలను ఎంతవరకు నిర్వర్తించిందనే అంశాన్ని సమీక్షించుకోవాలి. ఎన్నికల్లో గెలవడం, అధికారాన్ని చేపట్టడం రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం కాకూడదు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం, నిరుద్యోగాన్ని తగ్గించడం, పేదరికాన్ని నిర్మూలించడం, విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడం, రైతుల సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలే పాలనకు గీటురాయిగా ఉండాలి. కానీ ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టే చర్యలకు మధ్య అంతరం కనిపిస్తుండటంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ప్రపంచవ్యాప్తంగా కూడా ఇలాంటి రాజకీయ అసంతృప్తి కనిపిస్తోంది. వివిధ దేశాల్లో ప్రభుత్వాలు, సంప్రదాయ రాజకీయ పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమవుతున్నాయనే భావన బలపడుతోంది. ముఖ్యంగా యువతరం ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. ఉపాధి అవకాశాలు లేకపోవడం, జీవన వ్యయం పెరగడం, ఆర్థిక అసమానతలు, అవినీతి, రాజకీయ నాయకుల స్వార్థపూరిత ధోరణులు యువతలో ఆగ్రహానికి కారణమవుతున్నాయి. గత తరాలు సాధించిన అభివృద్ధి తమకు ఆశించిన స్థాయిలో అవకాశాలను కల్పించడం లేదనే భావన కూడా యువతలో పెరుగుతోంది.ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ గిగ్ వర్కర్లకు

గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు
ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు కష్టానికి తగిన ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాహుల్ గాంధీని కలిసిన గిగ్ వర్కర్లు తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేదని సమస్యలు వివరించారని గుర్తుచేశారు. వారికి న్యాయం చేస్తామని అప్పట్లో రాహుల్ హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.
వివిధ రంగాలకు చెందిన పలువురి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.
బైక్ ర్యాలీలో పాల్గొన్న రాహుల్, రేవంత్
సభకు ముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.
అనంతరం జయభేరీ గ్రౌండ్స్‌లో రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలు, డిమాండ్లను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

రాహుల్ గాంధీ హామీలన్నీ..

ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పటివరకు గాలి మూటలుగానే మిగిలిపోయిన మాట వాస్తవం కాదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్‌ల అమలు ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత హామీలను నెరవేర్చకుండా పక్కనపెట్టేసి, ఇప్పుడు కొత్తగా మరో హామీ ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు.రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు సరిగ్గా కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా ఆసుపత్రులలో సరిగ్గా పనిచేయడం లేదని ఆయన గుర్తుచేశారు. ఉన్న పథకాలకే దిక్కులేకుండా చేసి, కొత్తగా గిగ్ వర్కర్లకు బీమా, ఆరోగ్య భద్రత కల్పిస్తామంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని సంజయ్ స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ

కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రూ. 1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, మూడేళ్లలో రూ. 5,000 కోట్లు కూడా కేటాయించలేదని కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని కూడా గాలికి వదిలేశారని మండిపడ్డారు.అలాగే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కేవలం 10 వేల ఉద్యోగాలతో సరిపెట్టారని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు, పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఇచ్చే అంబేద్కర్ అభయ హస్తం సాయం, మైనా ర్టీల నిధుల కేటాయింపుల్లోనూ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు,రైతులసమస్యలపైరాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ నిలదీశారు.

2014 ఎన్నికల్లో

2014 ఎన్నికల ప్రచారంలో రూ.వందల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ధ్వంసమైందని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. హైదరాబాద్?లో జరిగిన భారత్ సమ్మిట్-2026లో పాల్గొని ప్రసంగించారు. రాజకీయాల్లో ఫాసిస్టులకు చోటు లేదని, ఫాసిస్టుల వల్ల వ్యవస్థలు ధ్వంసం అవుతున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు. రాజకీయాలంటే గట్టిగా మాట్లాడటం, ఘాటైన విమర్శలు చేయడం కాదన్నారు.
ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక, సంపన్నుల జాబితాలో అదానీ రెండో స్థానంలోకి వచ్చారని రాహుల్ గాంధీ తెలిపారు. 12 ఏళ్ల క్రితం 600వ స్థానంలో ఉండే వ్యక్తి ఇప్పుడు ఎక్కడున్నారన్నారు. ఏ రంగంలో చూసినా అదానీ పెట్టుబడులే కనిపిస్తాయన్నారు. మోదీ ప్రధానిగా వచ్చాక అదానీ వ్యాపారం బాగా పెరిగిందని తెలిపారు. పోర్టులు, విమానాశ్రయాలు, మౌలిక వసతులు అదానీకి అప్పగించారని ఆరోపించారు. లబ్ధి పొందిన వ్యాపారులు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.“మహారాష్ట్రలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో యూపీఏ కూటమి ఎక్కువ సీట్లు గెలిచింది. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన 3 నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. మహారాష్ట్ర ఎన్నికల్లోనూ అనేక అవకతవకలకు పాల్పడ్డారు. ఆ రాష్ట్రంలో 3 నెలల వ్యవధిలో 70 లక్షల మందిని ఓటర్లుగా నమోదు చేశారు. అదనంగా చేర్చిన ఓట్ల ద్వారానే బీజేపీ గెలిచింది. వ్యవస్థలు నాశనం అవుతున్నా మనం ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటున్నాం. హైదరాబాద్, బెంగళూరులో ఐటీ రంగం బాగా అభివృద్ధి చెందింది” – రాహుల్ గాంధీ, లోక్?సభ ప్రతిపక్ష నేత
కేంద్రంలో ఉండే పెద్దలు ప్రజల సమస్యలు వినడం లేదని రాహుల్ ఆరోపించారు. తాము చేపట్టిన పాదయాత్రలో అనేక ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం దిశగా కాంగ్రెస్ పోరాటం చేసిందన్నారు. కొందరిని కొంతకాలమే మోసం చేయగలరని, అందరినీ ఎల్లకాలం మోసం చేయలేరని కెన్నడీ చెప్పారన్నారు. అబద్ధాలతో ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారని నిలదీశారు.సత్యం, అహింస అనేవి బలమైన ఆయుధాలని, హింస, విద్వేషం, ఘర్షణ వాతావరణంలో అభివృద్ధి చెందలేమని స్పష్టం చేశారు. విద్వేషం, అహింసతో వాళ్లను ఓడించలేమని, తమ మనస్తత్వం అలాంటిది కాదని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశం

కోసం దేశం ఎదురు చూస్తోంది. ఆయన నాయకత్వ లక్షణాల గురించి ప్రపంచం గొప్పగా మాట్లాడుకుంటోంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం గమనిస్తోంది' అని మంత్రి పేర్కొన్నారు.భారత్ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు అర్థవంతమైన చర్చలు జరిగాయని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. సమ్మిట్‌లో జస్టిస్, డెమోక్రసీ అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలిపారన్నారు. దానితో పాటు సంక్షేమం, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్‌పై దీర్ఘంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు.

ఇకపై ఆ ప్రాసీజర్

తెలిపారు. ఈ భేటీలో చెరువుల సంరక్షణతో పాటు ప్రాచీన మెట్ల బావుల పునరుద్ధరణను కూడా ప్రధాన ఎజెండాగా చేర్చనున్నట్లు చెప్పారు.చెరువులతో పోలిస్తే మెట్ల బావులు వికేంద్రీకృత జల వనరులుగా సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన వివరించారు. గతంలో ఆలయాలు, చెరువుల పరిసరాల్లో ఉన్న అనేక మెట్ల బావులు కాలక్రమేణా కనుమరుగయ్యాయని, వాటిని తిరిగి వెలుగులోకి తెచ్చి పునరుద్ధరిస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో ఈ చర్యలు ఎంతో అవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో దాదాపు అంతరించిపోయిన పలు చెరువులను హైడ్రా విజయవంతంగా పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.
అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 160కి పైగా మెట్ల బావులు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. కాగా, ఈ సదస్సు సందర్భంగా ఆకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ మెట్ల బావుల వారసత్వం, పూర్వకాలపు నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రస్తుత నీటి సంక్షోభం కారణంగా పురాతన నీటి పరిరక్షణ పద్ధతులపై ప్రాధాన్యత పెరిగిందన్నారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణకు సంబంధించిన కీలక అంశాలను క్యూర్ (జఖ=జు) చట్టంలో చేర్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రాచీన జల వనరులకు జీవం పోయడం ద్వారా నగరంలో నీటి భద్రతను పటిష్ఠం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో నిషేధిత

అబ్దుల్లా అర్షద్‌తో పాటు మరో ఐదుగురు వర్కర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్‌లో ఉంటున్న తన స్నేహితుడు షరీఫ్ సహకారంతో బల్క్ పరిమాణంలో ఇ-సిగరెట్లను నగరానికి తెప్పించి, ఇక్కడి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గుడిమల్కాపూర్‌తో పాటు మాదాపూర్ ప్రాంతాల్లోనూ ఈ అక్రమ వ్యాపారాన్ని విస్తరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.దాడుల సందర్భంగా నిందితుల వద్ద నుంచి సుమారు రూ.7,06,800 విలువైన వివిధ రకాల నిషేధిత ఇ-సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 1,000 రాజదీ పేపర్లు, ఏడు మొబైల్ ఫోన్లు, అక్రమ సరఫరాకు ఉపయోగిస్తున్న సుజుకి యాక్సెస్ 125 స్కూటర్ (ఏ+-08-కూ+-9032), రెండు పేటీఎం స్వైపింగ్ మెషిన్లను సీజ్ చేశారు. విదేశాల నుంచి ఇ-సిగరెట్లను బల్క్‌గా తెప్పించి నగరంలో విక్రయిస్తున్న ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో దీమో 223, రాజుజ యాక్ట్-2019 కింద కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడికి సహకరిస్తూ దుబాయ్ నుంచి ఇ-సిగరెట్లను సరఫరా చేస్తున్న షరీఫ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

కేంద్రం, ఎన్నికల సంఘం,

పేర్కొందని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. అంత పెద్ద మొత్తంలో ఓట్లు తొలగించి ఎన్నికలు జరిపితే, వాటిని అసలు ఎన్నికలు అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు.ప్రధాని నరేంద్ర మోదీ, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మాత్రమే దేశాన్ని ఆక్రమిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని కీలకమైన పోర్టులు, ఎయిర్‌పోర్టులు, గనులు (మైన్స్) అన్నీ అదానీ చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన అన్ని వ్యవస్థలు వారి చేతుల్లోనే బందీ అయ్యాయని, ప్రతిపక్షంగా తాము ఏదైనా చేద్దామన్నా వ్యవస్థల నుంచి ఎలాంటి మద్దతు లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవస్థలు సహకరించకపోయినా తాము నిరాశ చెందకుండా నేరుగా ప్రజల్లోకి వెళ్లగలిగామని రాహుల్ తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగిన 'భారత్ జోడో' పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలను నేరుగా కలుసుకున్నామని, ఆ ప్రయాణంలో మమ్మల్ని మేము మరింతగా తెలుసుకోగలిగామని చెప్పారు. రాజకీయాల్లో హింస, ద్వేషం, కోపం ఎన్నటికీ పనిచేయవని.. కేవలం ప్రేమ, అభిమానం, అహింస, సత్యం మాత్రమే ఎప్పటికీ గెలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ సిద్ధాంతాలకు కట్టుబడి, సత్యం, అహింసా మార్గంలోనే తమ పోరాటం కొనసాగుతుందని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు.

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ

పరిస్థితుల్లో దేశాన్ని రక్షించే సైనికులను కూడా అవమానించేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేకపోతే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర ఎలా చేయగలిగారని ఆయన నిలదీశారు.
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. “హైదరాబాద్‌కు వచ్చే ముందు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల గురించి రాహుల్ మాట్లాడారా. ఎన్నికల మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారు. విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ లేదు” అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో రైతులకు ముప్పు!

విదేశీ ఉత్పత్తుల పోటీతో దేశీయ వ్యవసాయానికి నష్టం.. రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యం కావాలి

ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నాయి. ఇందులో భాగంగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. దిగుమతి సుంకాలను తగ్గించడం, ఎగుమతులను ప్రోత్సహించడం, పెట్టుబడులకు అవకాశాలు కల్పించడం ఈ ఒప్పందాల ప్రధాన లక్ష్యం. అయితే వీటి వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనాలు కలిగే అవకాశం ఉన్నప్పటికీ, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.భారతదేశంలో ఎక్కువ మంది



రైతులు చిన్న, సన్నకారు రైతులే. పరిమిత భూమి, అధిక సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువుల ధరల పెరుగుదలతో వారు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో రైతులకు భారీ సబ్సిడీలు, ఆధునిక యంత్రాలు, సాంకేతిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి దేశాల వ్యవసాయ ఉత్పత్తులతో మన రైతులు పోటీపడటం కష్టతరంగా మారుతుంది.వాణిజ్య ఒప్పందాల కారణంగా విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు తక్కువ ధరలకు భారత మార్కెట్‌లోకి వస్తే దేశీయ పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవచ్చు. మొక్కజొన్న, సోయాబీన్, పాల ఉత్పత్తులు, పప్పుధాన్యాలు, వంటనూనెలు, పండ్ల దిగుమతులు పెరిగితే ఆయా పంటలు పండించే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్లలో ధరల ఒడిదుడుకులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది మరింత భారంగా మారుతుంది.దేశంలో పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ దిగుమతులపై ఆధారపడుతున్న

‘హలో నేతకాని – ఛలో ఉస్మానియా’ పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14ఏటూరు నాగారం :ఎస్సీ వర్గీకరణలో నేతకానీలకు జరిగిన అన్యాయాన్ని గొంతెత్తి చాటుతూ, రాజ్యాంగబద్ధ హక్కుల సాధనకై రేపు (ఆదివారం, రోజున హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం హాల్‌లో నిర్వహించనున్న “హలో నేతకాని – ఛలో ఉస్మానియా” పోరుబాట సభ పోస్టర్‌ను ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టి ఎస్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కావేరి చిన్ని కృష్ణ మాట్లాడుతూ... రేపు ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే ఈ చారిత్రాత్మక సభకు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారిని, కాకులమర్రి శ్రీలత గారిని ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాలలో మూడవ పెద్ద సమాజంగా ఉండి అభివృద్ధికి నోచుకోలేని నేతకానీలను ప్రత్యేక గ్రూపుగా చేర్చి 2 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలి.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న నేతకాని కులస్తులకు పోడు భూములపై పట్టా హక్కులు కల్పించాలి.నేతకాని కులసంఘాలు, ఉద్యోగ, విద్యార్థి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో (ప్రోగ్రాం చైర్మన్ ప్రొ. జాడి ముసలయ్య, ప్రోగ్రాం కన్వీనర్ సాయిని ప్రసాద్ నేత) జరుగుతున్న ఈ సభకు నేతకాని బిడ్డలందరూ రేపటి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కాకులమర్రి ప్రదీప్ రావు కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, సునారికాని ఐలయ్య, దుర్గం కొమరయ్య, ముమ్మనేని రమేష్, కొండాయి చిన్ని, దుర్గం దుర్గారావు,గోగు కొమరయ్య, కొండగుర్ల రాంబాబు, దుర్గం శ్రావణ్, కొండ గొర్ల బాలకృష్ణ, కుమ్మరి రవి, కందుకూరి రతన్, జాడి హరిబాబు, కొండాయి వెంకన్న, గోగు ముత్తమ్మ, జనగం లక్ష్మయ్య, జాడి సమ్మయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది

సహన సంస్థ ఆధ్వర్యంలో వరిగుంతం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం. వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్టగళ్ల మోహన్



నవంబర్ 14 కొల్చారం, (ప్రజాబలం): ప్రతినిధి : కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ సలహాతో పనిచేస్తున్న సహన సంస్థ ఆధ్వర్యంలో వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్టగళ్ల మోహన్ సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ నుండి ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని సహన సంస్థ ముఖ్య ఉద్దేశంతో పని చేస్తున్న ఈ సంస్థ గ్రామ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని పలు సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తూ బడి పిల్లలందరూ కల్చరల్ యాక్టివిటీస్ పైన మగ్గు చూపేటట్లు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. అన్ని గ్రామాలలో బాల కార్మికులు లేని ఆదర్శ గ్రామాలుగా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్లాలని సంస్థ ముందడుగు వేసిందని తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరం ను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ పుట్టగళ్ల మోహన్ గారు మాట్లాడుతూ సంస్థ బడి పిల్లల కోసం చేస్తున్న సందర్భంలో గ్రామాలలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని మంచి కార్యక్రమం సహన సంస్థ తీసుకుందని అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.గ్రామ సర్పంచ్ పుట్టగళ్ల మోహన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశం సెక్రటరీ శ్రీదేవి పంచాయతీ పాలకవర్గం వార్డ్ మెంబర్లు. గ్రామపంచాయతీ కార్మికులు పెంటయ్య అనిల్ లక్ష్మణ్ నర్సింలు శేఖర్ సహన సంస్థ ప్రతినిధులు సత్యనారాయణ, సాతెల్లి నరేష్ మంజుల శ్రీకాంత్ సుజాత గ్రామ ప్రజలు మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ డాక్టర్లు. తమన్నా రెడ్డి , నందిని నాయుడు నర్సులు పావని, నందిని, నాగప్ప మార్కెటింగ్ మేనేజర్, సురేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న మంగపేట మండలం

● మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14మంగపేట :
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షులు సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ముందుచూపు,ప్రత్యేక చొరవతో ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని దీనిలో భాగంగానేమంగపేట మండల కేంద్రంలోని ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.6 కోట్ల 80 లక్షల రూపాయలు ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా మంజూరు కావడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇందులో భాగంగా నర్సాపూర్ బోర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి నారికేళం కొట్టి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కొరత లేకుండా చేయాలన్నదే మంత్రి సీతక్క గారి లక్ష్యమని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే దృఢ సంకల్పంతో మంగపేట మండలానికి అన్ని శాఖల ద్వారా అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

మంగపేట మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య,సీనియర్ నాయకులు పందిరి మోహన్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మూగల చంటి,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు కబ్బాక లక్ష్మణ్,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిలుపాటి నరేశ్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ భూక్యా కుమార్,గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడాల వెంకట రమణ,యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జోగా రామచంద్రం,బండపెల్లి నర్సయ్య,కొప్పాక శేషు,పూణెం నాగేష్,సోయం హరిబాబు,కబ్బాక రాజు,చింత పద్మ,పూణెం ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలతో నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్ సమావేశం





కొల్చారం నవంబర్ 14 (ప్రజాబలం): ప్రతినిధి : భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 137 వ జయంతిని పురస్కరించుకొని మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ ఆధ్వర్యంలో చిన్నారులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రభుత్వ .పాఠశాలల్లోని చదువుకోవాలని అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ప్రభుత్వం చేపట్టిన భోజన కార్యక్రమాలను నేను ప్రకారంగా పిల్లలకు అందించాలని సూచించారు. అంగన్వాడీలలో ప్రతిరోజు పప్పు, గ్రుడ్డు పిల్లలకు భోజనాలు పెడుతున్నారని, పిల్లలకు వేడి చేస్తుందని ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు మహిళలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ అలా జరగకుండా చూస్తామని అంగన్వాడి టీచర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయిని వెంకట నరసింహులు, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, ఆశ వర్కర్ నాయిని నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ, వార్డు సభ్యులు చిత్తారి సంతోష భాస్కర్, సింధు అనసూయ, గొల్ల మధులత కుమారస్వామి, మండల నాయకులు నాయిని రాయన్న, దాసు రాములు, కొప్పుల యేసు రాజు, మల్టీపర్పస్ వర్కర్స్ ప్రభుదాస్, శ్రీహరి తదితరులు పిల్లలు పాల్గొన్నారు

యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు అడుగులు వేయాలి



● మేఘ బేకరీ షాప్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ● ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14మంగపేట :
మంగపేట మండలంలోని రాజుపేట లో శనివారం గిరిగాని వినోద్,లోడారి ప్రణవ్ కు చెందిన మేఘ బేకరీ షాప్ ను శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ ,ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ,వారికి ఏ ఏ రంగాల్లో నైపుణ్యం ఉందో గుర్తించి దానికి అనుగుణంగా కృషి చేయాలని వ్యాపార రంగంలో కూడా రాణించాలని ఈ సందర్భంగా యువత కు పిలుపునిచ్చారు .

కార్యక్రమంలో ఎర్ర వెంకటేష్,గొడుగు నరేష్ ,రూప భద్రయ్య,కొమరం పుల్లారావు,బట్టా యుగేందర్,ఇందారపు రమేష్,మండల సంతోష్,మంచెర్ల వంశీ,చింతలపల్లి నరేష్,నిట్టా శ్యామ్ (బన్ను),మేడ నాగ సాగర్,మంగా పవన్,వంగల నవీన్,సందీప్,చింటూ ,ఉప్పాడ సాంబ,గుండ్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం..

● విద్యార్థిని పేరు, పుట్టిన తేదీలో తప్పులు సరిచేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14: ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సుధాకర్ తన కుమార్తె సిరివెన్నెల పాఠశాల ధ్రువపత్రాల్లో నమోదైన వివరాలను సరిచేయించుకునేందుకు గత 40 రోజులుగా పాఠశాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. సుధాకర్ కుమార్తె సిరివెన్నెల రెండేళ్ల క్రితం న్యూ సాంగ్ పాఠశాలలో ఒకటి, రెండు తరగతులు చదువుకుంది. అనంతరం గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయగా పాల్వంచలో సీటు లభించింది. అయితే గతంలో చదివిన పాఠశాల రికార్డుల్లో విద్యార్థిని ఇంటిపేరు ‘పిల్లి’కి బదులుగా ‘పూరేటి’గా నమోదు చేయడంతో పాటు పుట్టిన తేదీలోనూ తప్పులు ఉన్నట్లు తండ్రి ఆరోపిస్తున్నారు.ఈ వివరాలను సరిచేయాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరగా, తమ పాఠశాలలోనే చదివితే తప్ప వివరాలు మార్చబోమని చెప్పినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విదేశాలకు వెళ్లారని, ఆయన తిరిగి వచ్చే వరకు వేచి చూడాలని, లేదంటే తాము సూచించిన రుసుము చెల్లించి అదే పాఠశాలలో చదివించాలని షరతులు విధిస్తున్నారని వాపోతున్నారు.

తన కుమార్తె భవిష్యత్తుకు సంబంధించిన విద్యా ధ్రువపత్రాల్లో తప్పులను సరిచేయించుకోవడానికి ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని బాధిత తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పట్లూర్ బాలుర వసతి గృహంలో ఘనంగా జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు పండగ లో పాల్గొన్న వార్డెన్ తుల్జారాం గౌడ్





వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 14(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం పట్లూర్ ఎస్సీ బాలుర వసతి గృహము లో శనివారం నాడు పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి చిన్నారి కల నెరవేరేలనీ చిన్నారులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు రాబోయే తరాల భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుంది అలాంటి పిల్లలు శ్రమించకుండా కార్మికులుగా ఉండకుండా యోధులుగా మనమే మార్చి తీర్చిదిద్దాలి బాలల చిరునవ్వే మన సమాజానికి వెలుగు వారు చదువుకొని ఎదిగే ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలి పిల్లలే దేశ భవిష్యత్తు వారి కలలే మన దేశ అభివృద్ధి పిల్లల దేశ భవిష్యత్తు వారి విద్య ఆరోగ్యం సంతోషం మన సమాజానికి మన దేశానికి అతిపెద్ద సంపదఈ సందర్భంగా పట్లూర్ ఎస్సీ బాలుర వసతి గృహము సంక్షేమ అధికారి తుల్జారామ్ గౌడ్ తెలిపారు బాలుర వసతి గృహం అధికారి తుల్జారామ్ గౌడ్ మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప దర్శనీయకుడు స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ప్రధానమంత్రి భారతరత్న పండిత్ జవహర్లాల్ నెహ్రూ అని తెలిపారు ఈ సమావేశంలో పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి ఆర్ టి యు స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లాలయ్య హాస్టల్ విద్యార్థులు సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు

పాత్రికేయులకు పెన్షన్ కోసం అక్షరాయుధాన్నీ సంధించిన అక్షరం తోడు గా తోడుగా నా మద్దతుగా

- **"దేశంలో పెన్షన్ భరోసా లేని పాత్రికేయుల దుస్థితి"**
- **నియామక నియమ నిబంధనలు లేవు.. జీతాలకు భరోసా లేదు.. పెన్షన్ నాస్తి! ఇదీ దేశంలో పాత్రికేయుల దుస్థితి**



ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా రంగంలో అభద్రతకు అద్దం. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతోపాటు ప్రజల గొంతుకగా నిలిచేది పత్రికా రంగం. సమాజంలోని అన్యాయాలను వెలుగులోకి తెచ్చి, అధికార వ్యవస్థలను ప్రశ్నించి, ప్రజలకు సమాచారాన్ని అందించే పాత్రికేయుడు ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాడు. కానీ అలాంటి పాత్రికేయుడి జీవితమే నేడు భద్రత కరువైన బతుకుగా మారడం విషాదకరం.

ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే జర్నలిస్టులకు తమ వృత్తి పరమైన హక్కులే అందని పరిస్థితి నెలకొంది. నియామకానికి నిర్దిష్ట నిబంధనలు లేవు. ఉద్యోగ భద్రతకు హామీ లేదు. నెలనెలా సకాలంలో జీతాలు అందుతాయన్న నమ్మకం లేదు. పదవీ విరమణ అనంతరం పెన్షన్ భరోసా అంతకన్నా లేదు. దశాబ్దాలపాటు అక్షర యజ్ఞం చేసిన పాత్రికేయుడు చివరి దశలో ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నాడు. ఇది ఒకరిద్దరి సమస్య కాదు.. దేశవ్యాప్తంగా మీడియా రంగంలో పనిచేస్తున్న వేలాదిమంది పాత్రికేయుల జీవన వాస్తవం.

- **చట్టాలు కాగితాలకే.. హక్కులు ఆచరణలో కలికంవేసి చూసినా ఎక్కడా కనబడవు**

పాత్రికేయుల జీవితంలో అత్యంత విషాదకరమైన దశ పదవీ విరమణ తర్వాతే మొదలవుతుంది. 30, 40 ఏళ్లపాటు పత్రికా రంగానికి సేవల ందించిన వ్యక్తికి వృద్ధాప్యంలో స్థిరమైన ఆదాయం ఉండదు. ఆరోగ్య సమస్యలు, మందుల ఖర్చులు, ఇంటి అద్దెలు, నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జీవనం భారంగా మారుతుంది.

పదవీ విరమణ తర్వాత పెన్షన్ ఏది? ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్, ఇతర సామాజిక భద్రతా పథకాలు ఉన్నట్లుగా పాత్రికేయులందరికీ వర్తించే దేశవ్యాప్త కనీస నెలవారీ పెన్షన్ వ్యవస్థ లేదు. కనీసం 60 ఏళ్లు దాటిన అర్హులైన సీనియర్ పాత్రికేయులకు సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకుని గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ అందించాలి.దేశంలోని కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఔదార్యం ప్రదర్శించి పదవీ విరమణ ఏసిన 60 సంవత్సరాలు పైబడిన పాత్రికేయులకు పెషన్ విధానం అమలు చేస్తున్నాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కేరళలో రు. 13000/-, కర్ణాటకలో రు. 12000/-, గోవాలో రు. 15000/-, మహారాష్ట్రలో రు. 15000/-, తమిళనాడులో రు. 12000/-, మధ్యప్రదేశ్ లో రు. 25000/-, హర్యానా లో రు. 15000/-, రాజస్థాన్ లో రు. 15000/-, ఉత్తర్ ప్రదేశ్ లో రు. 15000/-, త్రిపురలో రు. 16000/-, జమ్ము-కాశ్మీర్ లో రు. 25000/-, బీహార్ లో 15000/- పశ్చిమ బెంగాల్ లో అత్యంత హీనంగా రు. 2000/-, ఒడ్షా లో రు. 6000/-, అస్సాం లో రు. 6000/-, వంతున ఆయా ప్రభుత్వాలు పెన్షన్ చెల్లిస్తున్నాయి. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో పాత్రికేయుల పెన్షన్ పై ధ్యాసే లేదు. సంక్షేమ పథకాలూ నోచుకోలేదు. తెలంగాణ లో పాత్రికెయుల మరణం వల్ల వైధవ్యం ప్రాప్తించిన మహిళలకు కేవలం దయా భిక్ష వేసినట్లు 3000/- మాత్రం కేవలం అయిదేళ్ళ పాటు పెన్షన్ చెల్లిస్తున్నది.

జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ అకాడెమీ వినతి పత్రాలు సమర్పించి మౌనం పాటించడం మినహా సహచరుల బాగునకు చేస్తున్న కృషి నాస్తి.కానీ ఫ్రీలాన్సర్లు, చిన్న పత్రికల ప్రతినిధులు, గ్రామీణ విలేకరులు, అక్రిడిటేషన్ లేని అనుభవజ్ఞులైన పాత్రికేయులు అర్హతల సమస్యలతో ఈ ప్రయోజనాలకు దూరమవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జర్నలిస్ట్ వెల్ఫేర్ స్కీమ్ ద్వారా మరణం, తీవ్ర అనారోగ్యం, శాశ్వత వైకల్యం, ప్రమాదాల సందర్భాల్లో ఒకేసారి ఆర్థిక సహాయం అందించే వెసులుబాటు ఉంది. అయితే ఇది అన్ని రాష్ట్రాల్లో స్పష్టంగా అమల్ కావదం లేదు. ఇవన్నీ నెలవారీ పెన్షన్‌కు ప్రత్యామ్నాయం కాదు. సమగ్ర పాత్రికేయ సంక్షేమ విధానం అమలు కావాలి. కొన్ని రాష్ట్రాలు మాత్రం తమ పరిధిలో అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాలు అమలు చేస్తున్నాయి.పాత్రికేయుల సంక్షేమం కోసం దేశంలో చట్టాలు, నిబంధనలు 1955లో రూపొందించిన వొర్కింగ్ ఝర్నలిస్ట్స్ అండ్ ఓథెర్ ఇవ్స్పెర్ ఏంప్లాయీస్ ఆక్ట్ ద్వారా పని గంటలు, సెలవులు, వేతనాల నిర్ణయం, గ్రాట్యుటీ, ఇతర సేవా ప్రయోజనాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించారు. వేతన బోర్డుల ఏర్పాటుకు అవకాశం కల్పించారు. అయితే చట్టాల్లో ఉన్న హక్కులు క్షేత్రస్థాయిలో ఎంతమందికి అందుతున్నాయన్నదే అసలు ప్రశ్న.2025 నవంబరు 21 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త కార్మిక చట్టాల నేపథ్యంలో పాత్రికేయుల ప్రత్యేక హక్కుల పరిరక్షణపై కూడా చర్చ మొదలైంది. 2026 ఫిబ్రవరి 5న రాజ్యసభలో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, పాత వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు కొత్త ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్‌లో విలీనమయ్యాయి. డిజిటల్ మీడియా పాత్రికేయులనూ నిర్వచనంలో చేర్చారు. అయితే కొత్త నిబంధనలు ఉద్యోగులందరికీ సమర్థంగా అమలవుతున్నాయా అన్నది పరిశీలించాల్సిన అంశం.

చిన్న, మధ్యతరహా పత్రికల్లో పనిచేసే విలేకరుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కొందరికి నియామక పత్రాలే ఉండవు. మరికొందరికి నెలవారీ జీతం బదులు వార్తల సంఖ్యను బట్టి పారితోషికం చెల్లిస్తారు. జిల్లా, మండల స్థాయి విలేకరులు సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తూ, సమాచారం సేకరిస్తూ, ప్రమాదాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తారు. వారికి ప్రయాణ భత్యం, వైద్య సదుపాయం, ప్రమాద బీమా, భవిష్యనిధి వంటి సౌకర్యాలు చాలాచోట్ల అందుబాటులో ఉండవు.టెలివిజన్ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థల్లోనూ ఉద్యోగుల పరిస్థితి భిన్నంగా లేదు. సంస్థల అవసరాలకు అనుగుణంగా నియామకాలు, తొలగింపులు జరుగుతున్నాయి. ఆర్థిక పరిస్థితులు, యాజమాన్య మార్పులు, ప్రకటనల ఆదాయంలో ఒడిదుడుకులు ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్నవారు సైతం ఒక్కసారిగా ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఫ్రీలాన్స్ జర్నలిస్టులది మరో వ్యథ. స్వతంత్ర పాత్రికేయులు, స్ట్రింగర్లు, ఫ్రీలాన్సర్లు మీడియా వ్యవస్థలో కీలకమైన భాగం. వీరికి శాశ్వత ఉద్యోగుల మాదిరిగా స్థిరమైన ఆదాయం ఉండదు. వార్తలు, కథనాలు, ప్రత్యేక కథనాలు పంపినా వాటికి తగిన పారితోషికం అందుతుందన్న హామీ లేదు. కొన్నిసార్లు నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉంటాయి. గుర్తింపు కార్డు ఉన్నంత మాత్రాన ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లభించవు.ఇలాంటి పరిస్థితుల్లో వృత్తి నిబద్ధతతో పనిచేయాలంటే కనీస జీవన భద్రత అవసరం. జర్నలిస్టును కేవలం వార్తలు అందించే సాధనంగా కాకుండా, కుటుంబ బాధ్యతలు కలిగిన ఉద్యోగిగా, సమాజం పట్ల బాధ్యత వహించే వృత్తి నిపుణుడిగా గుర్తించాలి.ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రతి మీడియా సంస్థలో నియామక పత్రాలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత తప్పనిసరి చేయాలి. పాత్రికేయులకు సకాలంలో జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలి.

జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య బీమా, ప్రమాద బీమా, అత్యవసర ఆర్థిక సహాయం అందించాలి. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, స్ట్రింగర్లు, గ్రామీణ విలేకరులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు రూపొందించాలి. చిన్న పత్రికలు, వార్తా సంస్థలు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

- **అక్షర యోధులకు సామాజిక భద్రత కల్పించాలి**

పాత్రికేయుడు అధికారంలో ఉండడు. అధికారం కోసం పోటీ పడడు. కానీ అధికారాన్ని ప్రశ్నిస్తాడు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్తాడు. అవినీతిని బయటపెడతాడు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి నిరంతరం శ్రమిస్తాడు. అలాంటి వృత్తిలో ఉన్నవారి జీవితాలకు కనీస భద్రత కల్పించలేకపోతే అది సమాజం ఆలోచించాల్సిన అంశం.పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడే పాలకులు, మీడియా సంస్థల యాజమాన్యాలు ముందుగా పాత్రికేయుల జీవన స్వేచ్ఛ, ఆర్థిక భద్రత గురించి ఆలోచించాలి. వార్తలు రాసే చేతులకు వృద్ధాప్యంలో ఆసరా ఉండాలి. ప్రజల హక్కుల కోసం కలం పట్టిన వారికి తమ హక్కుల కోసం వీధుల్లోకి రావాల్సిన దుస్థితి రాకూడదు.పాత్రికేయుల సంక్షేమం దాతృత్వం కాదు.. అది వారి శ్రమకు, సేవకు, వృత్తి నిబద్ధతకు దక్కాల్సిన న్యాయమైన గుర్తింపు. నాలుగో స్తంభం బలంగా నిలవాలంటే దాన్ని మోస్తున్న పాత్రికేయుల జీవితాలకూ పునాది బలంగా ఉండాలి.

సీనియర్ జర్నలిస్ట్, వెంకటయోగి రఘురామ్.

హైదరాబాద్‌లో రూ.500 కోట్లతో 300 పడకల ఆస్టర్ హాస్పిటల్

- **మార్చి 2027 నుంచి వైద్య సేవలు ప్రారంభం**



హైదరాబాద్, నవంబర్ 14: హైదరాబాద్‌లో వైద్య సేవలను మరింత విస్తరించేందుకు ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ మరో ముందడుగు వేసింది. కొండాపూర్ లో రూ.500 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న 300 పడకల మల్టీస్పెషాలిటీ ఆస్టర్ హాస్పిటల్‌ను 2027 మార్చి నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ ప్రకటించింది. సుమారు 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా సంస్థ ఈ వివరాలను వెల్లడించింది. కొత్త హాస్పిటల్ అందుబాటులోకి వస్తే నగరంలో సంస్థ నిర్వహిస్తున్న హాస్పిటళ్ల సంఖ్య ఎనిమిదికి చేరడంతో పాటు మొత్తం పడకల సామర్థ్యం 1,700 దాటనుంది.

దేశవ్యాప్తంగా వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రత్యేక వైద్య సేవలను మరింత మందికి చేరువ చేయడం లక్ష్యంగా ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న హాస్పిటళ్ల విస్తరణ, కొత్త హాస్పిటళ్ల నిర్మాణం, అవసరమైన చోట ఇతర హాస్పిటళ్ల కొనుగోలుపై దృష్టి సారించింది. పెరుగుతున్న వైద్య అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన హాస్పిటళ్ల వ్యవస్థను అభివృద్ధి చేయాలని సంస్థ భావిస్తోంది.

- **రెండేళ్లలో రూ.4 వేల కోట్ల పెట్టుబడులు: డాక్టర్ ఆజాద్ మూపెన్**

ఈ సందర్భంగా ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్ మాట్లాడుతూ.. "దేశంలో పెరుగుతున్న వైద్య అవసరాలను తీర్చాలంటే ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలు, ప్రత్యేక చికిత్సలు, నాణ్యమైన వైద్య సేవలపై నిరంతరం పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా రెండేళ్లలో సుమారు రూ.4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక రూపొందించాం. దేశవ్యాప్తంగా కొత్తగా 4 వేల నుంచి 4,400 పడకలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మొత్తం సామర్థ్యాన్ని 15 వేల పడకలకు పైగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రస్తుతం ఉన్న హాస్పిటళ్ల విస్తరణ, కొత్త హాస్పిటళ్ల నిర్మాణం, వ్యూహాత్మక కొనుగోళ్ల ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు.

- **హైదరాబాద్ విస్తరణపై ప్రత్యేక దృష్టి: వరుణ్ ఖన్నా**

ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సీఈఓ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ.. "ప్రజల వైద్య అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన చికిత్సలను వారికి మరింత చేరువ చేయడమే మా ప్రాధాన్యం. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రత్యేక చికిత్సలను విస్తరించడం, దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించేలా పెట్టుబడులు పెట్టడంపై దృష్టి సారించాం. మా విస్తరణ ప్రణాళికలో హైదరాబాద్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఇక్కడ ఇప్పటికే ఉన్న హాస్పిటళ్లను విస్తరించడంతో పాటు కొండాపూర్ లో రూ.500 కోట్లతో కొత్త ఆస్టర్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తున్నా మన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతికత, ప్రత్యేక వైద్య నిపుణులు, మెరుగైన చికిత్సా విధానాలతో ఈ హాస్పిటల్‌ను తీర్చిదిద్దుతున్నాం. రోగులకు చికిత్సతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం, వ్యక్తిగత శ్రద్ధ, నమ్మకమైన వైద్య సేవలను అందించాలన్నది మా లక్ష్యం. 2027 మార్చిలో సేవలను ప్రారంభించేందుకు అవసరమైన వైద్య, నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాం. వైద్య సేవల్లో నాణ్యతతో పాటు సంస్థ స్థిరమైన వృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం" అని వివరించారు.

ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ ఇండియా-2 సీఈఓ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. "హైదరాబాద్ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా నగర పశ్చిమ ప్రాంతంలో నివాస సముదాయాలు, కార్యాలయాలు పెరుగుతున్న నేపథ్యంలో సమగ్ర వైద్య సేవలకు డిమాండ్ అధికమవుతోంది. కొండాపూర్ లో కొత్త ఆస్టర్ హాస్పిటల్ అందుబాటులోకి రావడంతో హైదరాబాద్‌లో మా హాస్పిటళ్ల సంఖ్య ఎనిమిదికి చేరుతుంది. కుటుంబాలు, ఉద్యోగులు తాము నివసించే, పనిచేసే ప్రాంతాలకు సమీపంలోనే అత్యవసర వైద్యం, క్రిటికల్ కేర్‌తో పాటు వివిధ ప్రత్యేక చికిత్సలను సకాలంలో పొందేలా చూడడమే మా లక్ష్యం. ఈ విస్తరణతో హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు.

కొండాపూర్ లో నిర్మిస్తున్న కొత్త ఆస్టర్ హాస్పిటల్‌లో పలు ప్రత్యేక విభాగాలకు సంబంధించిన సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో 100 క్రిటికల్ కేర్ పడకలు, 10 ఆధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, ప్రత్యేక సౌకర్యాలతో కూడిన లగ్జరీ సూట్లు ఏర్పాటు చేస్తున్నారు.

అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐతో పాటు ఎక్మో, ఐవీయూఎస్, ఈబీయూఎస్, ఈఆరోసీపీ వంటి అధునాతన వైద్య సాంకేతిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. రోజులో 24 గంటలూ అత్యవసర వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యతోనే పేదరికంపై విజయం సాధ్యం మంత్రి అడ్లూరి లక్ష్మణ్





- **పేదింటి ఆడబిడ్డల ఆశయాలకు హెచ్ఏఎల్ అండ**
- **బాచుపల్లిలో గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభం**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14: పేదింటి ఆడబిడ్డలకు ఉన్నత విద్యను చేరువ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హెచ్ఏఎల్ సీఎస్ఆర్ నిధులతో బాచుపల్లిలో నిర్మించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలో సుమారు 760 మంది బాలికలకు ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో విద్య, వసతి సదుపాయాలు కల్పించడం గొప్ప విషయమన్నారు. ఆధునిక కాలానికి అనుగుణంగా డేటా సైన్స్, బిజినెస్ అనలిటిక్స్, కోడింగ్, డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థినులు ప్రపంచస్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. విద్యార్థినులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా ఐఏఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్ఏఎల్ విమానాలు దేశానికి గర్వకారణమైతే, ఈ విద్యాసంస్థ నుంచి ఎదిగే బాలికలు దేశ భవిష్యత్తుకు గర్వకారణంగా నిలవాలని అన్నారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి గుగులోతు రవి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గురుకుల విద్యార్థిని మాలావత్ పూర్ణ ఎవరెస్టును అధిరోహించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. బాలికల విద్యాభివృద్ధికి హెచ్ఏఎల్ అందించిన సహకారాన్ని ప్రశంసించారు.కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ ఎన్నో కష్టాలను అధిగమించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నత స్థాయికి ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమాజానికి సేవలందించాలని కోరారు.హెచ్ఏఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. రవి మాట్లాడుతూ విద్యార్థినుల విద్యాభివృద్ధికి తమ సంస్థ సీఎస్ఆర్ నిధులతో భవన నిర్మాణంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. విద్య జీవితానికి ఎప్పటికీ చెరిగిపోని సంపద అని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఉన్నతాధికారులు డాక్టర్ ఎం.జి. బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ బరేన్య సేనాపతి, అజయ్ కుమార్ శ్రీవాస్తవ, పి.బి. రంగారావు, ఎస్.ఎస్. చాందేల్, మల్లయ్య భట్టు, మంత్రి ఓఎస్డీ వై.జె. విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌పై మ్యాట్ హెన్రీ విధ్వంసం



న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ భారత బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. మౌంట్ మాంగనూయ్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో టీమిండియాను దెబ్బ మీద దెబ్బ కొట్టాడు. కేవలం 27 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా తొలి ఓవర్‌లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లను డకౌట్‌గా పెవిలియన్‌కు పంపి భారత్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ ప్రదర్శనతో భారత్‌పై వన్డేల్లో రెండోసారి ఐదు వికెట్ల ఘనత సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు.తొలి ఓవర్‌లోనే ముగ్గురు స్టార్ బ్యాటర్లు జీరో334 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు మ్యాట్ హెన్రీ ఆరంభంలోనే షాక్ ఇచ్చాడు. తొలి బంతికే రోహిత్ శర్మను ఫిన్ అలెన్ చేతికి చిక్కేలా చేశాడు. ఐదో బంతికి విరాట్ కోహ్లీని క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్‌ను ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. దీంతో ఒక్క పరుగు కూడా చేయకుండానే భారత్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, గుర్నూర్ బ్రార్‌లను కూడా హెన్రీ పెవిలియన్‌కు పంపాడు. మొత్తం 9.4 ఓవర్లలో 27 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీశాడు.భారత్‌పై రెండోసారి ఐదు వికెట్ల ఘనతభారత్‌పై హెన్రీకి ఇది రెండో వన్డే ఐదు వికెట్ల ఘనత. అంతకుముందు 2025 ఛాంపియన్స్ ట్రోఫీలోనూ టీమిండియాపై ఐదు వికెట్లు పడగొట్టాడు. అప్పుడు 42 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీశాడు. తాజా మ్యాచ్‌లో ఆరు వికెట్లు తీసి తన కెరీర్‌లోనే అత్యుత్తమ వన్డే బౌలింగ్ ప్రదర్శన నమోదు చేశాడు. భారత్‌పై వన్డేల్లో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీయడం మాత్రం హెన్రీకి ఇది నాలుగోసారి. ఈ గణాంకంలోనూ అతడు అగ్రస్థానంలో ఉన్న బౌలర్ల సరసన చేరాడు.

భారత్‌పై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు వీళ్లవే

భారత్‌పై వన్డేల్లో అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన బౌలర్ల జాబితాలో ఆస్ట్రేలియా మాజీ పేసర్ బ్రెట్ లీ నాలుగు సార్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ బౌలర్ ఆకిబ్ జావెద్, బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ మూడేసి సార్లు ఈ ఘనత సాధించారు. మ్యాట్ హెన్రీతో పాటు వెస్టిండీస్ మాజీ బౌలర్ మార్విన్ డిల్లాన్, ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్, శ్రీలంక బౌలర్ దునిత్ వెల్లలాగే రెండేసి సార్లు ఐదు వికెట్ల ఘనత అందుకున్నారు. తాజా ప్రదర్శనతో ఈ ప్రత్యేక జాబితాలో హెన్రీ తన స్థానాన్ని మరింత బలపరుచుకున్నాడు.

2019 ప్రపంచకప్ సెమీఫైనల్‌లోనూ భారత్‌కు షాకభారత్‌తో కీలక మ్యాచ్‌ల్లో హెన్రీ గతంలోనూ సత్తా చాటాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్‌లో న్యూజిలాండ్ భారత జట్టును 18 పరుగుల తేడాతో ఓడించింది. ఆ మ్యాచ్‌లో హెన్రీ మూడు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఆ మ్యాచ్‌నే ఎంఎస్ ధోనీ చివరి అంతర్జాతీయ మ్యాచ్‌గా గుర్తిస్తారు. ఇప్పుడు నాలుగో వన్డేలో ఆరు వికెట్లతో మరోసారి భారత బ్యాటింగ్‌ను కుప్పకూల్చి వార్తల్లో నిలిచాడు. అతడి ధాటికి భారత్ 89 పరుగులకే ఆలౌట్ కాగా, న్యూజిలాండ్ 244 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది.

భారీగా పడిపోతున్న బంగారం, వెండి ధరలు



బంగారం, వెండి ధరలు కుప్పకూలిపోతున్నాయి. రికార్డు స్థాయిలో, ఊహించిన విధంగా పతనం అవుతున్నాయి. ఇంత భారీ స్థాయిలో ధరలు దిగి రావడం మహిళలకు పండగలాంటి వార్తేనని చెప్పవచ్చు. అయితే గతంలో రికార్డును చెరిపేసేలా పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలు తాజాగా ధరలు భారీగా దిగి రావడం సామాన్యులకు భారీ ఊరట కలిగించే అంశమనే చెప్పాలి. నిన్న ఒక్క రోజే తులం బంగారంపై దాదాపు 2 వేల రూపాయల వరకు దిగి రావడం గమనార్హం. ధరలు తగ్గిన తర్వాత తాజాగా నవంబర్ 14వ తేదీన దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు తెలుసుకుందాం..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,25,890 ఉంది.


విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,25,890 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,26,040 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,25,890 ఉంది.

ఇక వెండి విషయానికొస్తే..ఇది కూడా రికార్డు స్థాయిలో తగ్గుముఖం పడుతోంది. కిలో వెండిపై ఏకంగా 5 వేల రూపాయలకుపైగా దిగి వచ్చింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,94,900 వద్ద ట్రేడవుతోంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గడానికి ప్రధాన కారణం అమెరికా డాలర్ బలపడటం, వడ్డీ రేట్లు పెరుగుతాయనే అంచనాలు. ఇది ఒక్క కారణంతో జరుగుతున్న పతనం కాదు. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు కలిసి బంగారం, వెండి ధరలపై ఒత్తిడి పెంచుతున్నాయి.

కోహ్లీ, రూట్ కాదు.. అశ్విన్ ఫేవరెట్ ఐదుగురు బ్యాటర్లు వీళ్లే



టీమిండియా మాజీ స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుత క్రికెట్‌లో తనకు నచ్చిన ఐదుగురు బ్యాటర్ల పేర్లు వెల్లడించాడు. ఈ జాబితాలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లకు చెందిన ఆటగాళ్లకు చోటు దక్కింది. అయితే ఈ ఐదుగురిలో ఒకరు మినహా మిగిలిన నలుగురూ తమ జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. విరాట్ కోహ్లీ, జో రూట్ పేర్లను పరిగణనలోకి తీసుకోవడం లేదని ముందే చెప్పిన అశ్విన్, ఆ తర్వాత తన ఫేవరెట్ ఐదుగురిని ఎంపిక చేశాడు.

అశ్విన్ ఫేవరెట్ ఐదుగురు బ్యాటర్లు వీళ్లే

సోనీ స్పోర్ట్స్ కార్యక్రమంలో మాట్లాడిన అశ్విన్ తన ఫ్యాబ్-5 జాబితాను ప్రకటించాడు. ఇందులో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్, ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్, వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఉన్నారు. వీరిలో ట్రావిస్ హెడ్ మినహా మిగిలిన నలుగురూ తమ జాతీయ జట్లకు కెప్టెన్లుగా ఉన్నారు. ప్రస్తుత క్రికెట్‌లో వీరు చూపిస్తున్న ప్రదర్శన, ఆటతీరును దృష్టిలో పెట్టుకుని అశ్విన్ ఈ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.కోహ్లీ, రూట్ పేర్లను పక్కన పెట్టిన అశ్విన్‌తన ఎంపిక గురించి చెబుతూ.. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ, జో రూట్‌ను చేర్చడం లేదని అశ్విన్ స్పష్టం చేశాడు. ఆ తర్వాత మొదట శుభ్‌మన్ గిల్ పేరును చెప్పాడు. అనంతరం హ్యారీ బ్రూక్, ట్రావిస్ హెడ్‌లను ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో షాయ్ హోప్‌కు చోటిచ్చాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడని, టీ20లతో పాటు ఇతర ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడని అశ్విన్ ప్రశంసించాడు. చివరగా టెంబా బవుమాను ఎంపిక ం తన జాబితాలో ప్రత్యేకమైన నిర్ణయమని చెప్పాడు.

బవుమాపై అశ్విన్ ప్రత్యేక ప్రశంసలు

టెంబా బవుమా ఎంపిక గురించి అశ్విన్ మాట్లాడుతూ.. టెస్టుల్లో అతడు అద్భుతంగా ఆడుతున్నాడని, కెప్టెన్‌గా కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నాడని పేర్కొన్నాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సౌతాఫ్రికా గెలుచుకోవడంలో అతడి కెప్టెన్సీ కీలకమని ప్రశంసించాడు. ఇటీవల వన్డేల్లోనూ సెంచరీ సాధించాడని గుర్తుచేశాడు. 2027 వన్డే ప్రపంచకప్‌లో బవుమా నాయకత్వంలో దక్షిణాఫ్రికా ఎలా ఆడుతుందో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు. దీంతో అశ్విన్ జాబితాలో బవుమాకు ఎందుకు చోటిచ్చాడో స్పష్టమైంది

జియోఫైబర్ ఎం జియో ఎయిర్‌ఫైబర్.. ఇంటికి ఏ కనెక్షన్ తీసుకుంటే ఎక్కువ లాభం తేడాలివే!



చాలామంది వైఫై కనెక్షన్ అంటే ఏదైనా ఒకటి తీసుకుంటే సరిపోతుందని భావిస్తారు. కానీ కనెక్షన్ ఎంచుకునే ముందు కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఒకదానిలో కేబుల్ ద్వారా ఇంటర్నెట్ వస్తే.. మరొకటి 5+ సిగ్నల్ ఆధారంగా పనిచేస్తుంది. మరి ఈ రెండింటిలో ఏది వేగంగా పనిచేస్తుంది? ఏ దానిలో ఎక్కువ డేటా లభిస్తుంది? నెలవారీ ఖర్చుల విషయంలో ఏది అనుకూలంగా ఉంటుంది? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

జియోఫైబర్ అంటే ఏమిటి?

జియోఫైబర్ అనేది ఆప్టికల్ ఫైబర్ కేబుల్ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే బ్రాడ్‌బ్యాండ్ సేవ. ఇందులో ఇంటర్నెట్ కనెక్షన్ అందించడానికి సమీపంలోని స్తంభం నుంచి నేరుగా ఇంటి వరకు ఫైబర్ కేబుల్ వేస్తారు. ఈ కేబుల్ ద్వారా ఇంటికి ఇంటర్నెట్ కనెక్టివిటీ అందుతుంది.దీని ప్రత్యేకత ఏమిటంటే ఇంటర్నెట్ వేగం సాధారణంగా స్థిరంగా ఉంటుంది. వాతావరణ పరిస్థితులు, మొబైల్ నెట్‌వర్క్ రద్దీ వంటి అంశాల ప్రభావం తక్కువగా ఉంటుంది. ఇంట్లో ఒకేసారి పలువురు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ టీవీల్లో ఇంటర్నెట్ ఉపయోగించినా మెరుగైన కనెక్టివిటీ పొందవచ్చు.ముఖ్యంగా వర్క్ ఫ్రమ్ హోమ్ చేసేవారు, ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవారు, పెద్ద ఫైల్స్ డౌన్‌లోడ్ చేసేవారికి జియోఫైబర్ మంచి ఎంపికగా ఉంటుంది.జియో ఎయిర్‌ఫైబర్ ఎలా పనిచేస్తుంది?

జియో ఎయిర్‌ఫైబర్ అనేది 5+ వైర్‌లెస్ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే ఇంటర్నెట్ సేవ. దీనికి ఇంటి వరకు ఫైబర్ కేబుల్ వేయాల్సిన అవసరం ఉండదు. సమీపంలోని జియో మొబైల్ టవర్ నుంచి 5+ సిగ్నల్‌ను స్వీకరించి, ఇంట్లో ఏర్పాటు చేసే ప్రత్యేక పరికరం ద్వారా వైఫై కనెక్టివిటీ అందిస్తుంది.ముఖ్యంగా ఫైబర్ కేబుల్ సదుపాయం లేని ప్రాంతాల్లో నివసించేవారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలు, కేబుళ్లు వేయడానికి వీలులేని అపార్ట్‌మెంట్లు, ఇరుకైన వీధుల్లో ఉండేవారికి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.అయితే జియో ఎయిర్‌ఫైబర్ వేగం పూర్తిగా మీ ప్రాంతంలోని 5+ సిగ్నల్ బలంపై ఆధారపడి ఉంటుంది. టవర్‌కు దూరంగా ఉన్నా, నెట్‌వర్క్ రద్దీ ఎక్కువగా ఉన్నా ఇంటర్నెట్ వేగంలో మార్పులు రావచ్చు.ప్లాన్‌ను బట్టి జియో సినిమా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు కూడా లభించవచ్చు. కొన్ని ప్లాన్లలో 4ఖ సెట్‌టాప్ బాక్స్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. కాబట్టి కనెక్షన్ తీసుకునే ముందు మీకు అవసరమైన ఓటీటీ ప్రయోజనాలు ఏ ప్లాన్‌లో ఉన్నాయో పరిశీలించాలి.

తనను డకౌట్ చేసిన బౌలర్‌కు స్పెషల్ గిఫ్ట్..



న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టుకు ఘోర పరాజయం ఎదురైంది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత జరిగిన ఓ ఆసక్తికర సంఘటన అభిమానుల మనసు గెలుచుకుంది. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. టీమిండియా బ్యాటింగ్‌ను కుప్పకూల్చిన న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీకి ప్రత్యేక బహుమతి ఇచ్చాడు. న్యూజిలాండ్ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిన కోహ్లీ.. తన ఆటోగ్రాఫ్ ఉన్న భారత జెర్సీని హెన్రీకి అందించాడు. ప్రత్యర్థి ఆటగాడి ప్రతిభను గుర్తించి అభినందించడం ద్వారా కోహ్లీ తన క్రీడాస్ఫూర్తిని చాటుకున్నాడు.తొలి ఓవర్లోనే ముగ్గురు కీలక వికెట్లుబే ఓవల్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో మ్యాట్ హెన్రీ బంతితో నిప్పులు చెరిగాడు. 334 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు తొలి ఓవర్లోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. హెన్రీ మొదటి బంతికే రోహిత్ శర్మను ఫిన్ అలెన్ చేతికి చిక్కేలా చేశాడు. ఆ తర్వాత ఐదో బంతికి విరాట్ కోహ్లీని బౌల్డ్ చేశాడు. చివరి బంతికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను ఎల్బీడబ్ల్యూ చేశాడు. దీంతో ఒక్క పరుగు కూడా చేయకుండానే భారత్ మూడు వికెట్లు కోల్పోయింది.కోహ్లీని బోల్తా కొట్టించిన హెన్రీహెన్రీ వేసిన బంతిని కోహ్లీ సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. మంచి లెంగ్త్‌లో పడిన బంతి స్వింగ్ అవుతూ బ్యాట్‌ను దాటుకుని నేరుగా వికెట్లను తాకింది. కోహ్లీ డకౌట్‌గా వెనుదిరగడంతో భారత అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత కూడా హెన్రీ తన దూకుడు తగ్గించలేదు. రెండో స్పెల్‌లో ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, గర్నూర్ బ్రార్ వికెట్లను కూడా పడగొట్టాడు. మొత్తంగా 9.4 ఓవర్లలో 27 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీశాడు. ఈ అద్భుత ప్రదర్శనకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

సిగరెట్లు తాగేవారికి బాంబ్ పేల్చే న్యూస్.. మరోసారి భారీగా ధరల పెంపు.. స్మోకింగ్ ఇక ఖరీదే..




సిగరెట్లు తాగేవారికి బ్యాడ్‌న్యూస్. దేశంలోని ప్రధాన సిగరెట్ తయారీ సంస్థ అయిన ఐటీసీ సిగరెట్ల వినియోగదారులకు పిడుగులాంటి వార్త అందించింది. సిగరెట్ల ధరలను ఈ ఏడాదిలో మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గోల్డ్ ఫ్లాక్ ప్రీమియం సిగరెట్ల ధరలను మరోసారి పెంచుతున్నట్లు ఐటీసీ ప్రకటించింది. పన్నుల భారం పెరగడంతో ధరలను పెంచుతున్నట్లు వెల్లడించగా.. ఈ నిర్ణయంతో సిగరెట్లు తాగేవారిపై మరింత భారం పడనుంది. దీని వల్ల సిగరెట్లు తాగేవారి జేబులకు చిల్లులు పడనున్నాయి. ఒక్కో ప్యాకెట్‌కు ఏకంగా పది రూపాయల అదనంగా పెంచింది. దీంతో గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ప్యాకెట్ ధరలు భారీగా పెరిగాయి. ఈ పెంపు ప్రకటనతో ఐటీసీ షేర్ల ధరలు భారీగా పెరుగుదలను నమోదు చేశాయి. ఐటీసీతో పాటు గాడ్ఫ్రే ఫిలిప్స్ ఇండియా షేర్లు కూడా లాభపడ్డాయికొత్త ధరలు ఇవిగో..-60 నుంచి 70 మిల్లీమీటర్ల పొడవు గల గోల్డ్ ఫ్లాగ్ ప్రీమియం రెగ్యులర్ సైజ్ ఫిల్టర్ టిప్డ్ సిగరెట్ల 10 ప్యాకెట్ ధర రూ.125 నుంచి రూ.135కి పెరిగింది. అంటే ఒక్క ప్యాకెట్‌పై దాదాపు 8 శాతం పెరిగింది.-ఈ ఏడాది జూన్‌లో రూ.115 నుంచి రూ.125కి పెంచింది. ఇప్పుడు మరో రూ.10 పెంచింది. దీంతో ఈ ఏడాది మొత్తం 17.4 శాతం పెంచింది. ఈ ఏడాదిలో పెంచడం ఇది రెండోసారి

ధరల పెంపుకు ప్రధాన కారణాలివే.

ఐటీసీ ధరలను పెంచడానికి ప్రధాన కారణం పెరుగుతున్న పన్నుల భారంగా చెప్పవచ్చు. సిగరెట్లపై కేంద్రం విధించే పన్నులు పెరగడంతో ఉత్పత్తి వ్యయం పెరిగింది. ఇదే కాకుండా చట్టబద్ధంగా విక్రయించే సిగరెట్లకు, అక్రమంగా మార్కెట్‌లోకి వస్తున్న సిగరెట్లకు మధ్య ధరల వ్యత్యాసం భారీగా ఉంది. దీని వల్ల తక్కువ ధరకు లభించే అక్రమ సిగరెట్ల వైపు కొంతమంది వినియోగదారులు చూస్తున్నారు. దీంతో ఐటీసీ కూడా ధరలను పెంచుతూ వస్తోంది. ఐటీసీ వ్యాపారంలో గోల్డ్ ఫ్లాగ్ ప్రీమియం బ్రాండ్‌కు ఎక్కువ సేల్స్ ఉన్నాయి. కంపెనీ సిగరెట్ ఆదాయంలో ఈ విభాగం వాటా దాదాపు 50 శాతం ఉంది. అందుకే ఈ బ్రాండ్ ధరలో చేసే చిన్న మార్పు కూడా కంపెనీ ఆదాయంపై ప్రభావం చూపుతుంది. పన్నుల భారంతో పాటు అక్రమ మార్కెట్ పోటీ ఎదుర్కొవడం, వినియోగదారుల కొనుగోలు సామర్థ్యం ఆధారంగా ఐటీసీ ధరల్లో మార్పులు చేస్తోంది. కేంద్రం పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీని భారీగా పెంచింది. చెబుతున్నారు. ఇదే జరిగితే సిగరెట్ తాగడం మరింత ఖరీదుగా మారనుందని చెప్పవచ్చు.

అతను లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేదాన్ని కాదు



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ మృణాల్ ఠాకూర్. తెలుగులోనూ ప్రేక్షకులను అలరించింది. సీతారామం సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత తెలుగుల , ఓ వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగుతో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది మృణాల్. కాగా గతంలో మృణాల్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె.. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన కెరీర్‌లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. రణ్‌వీర్ సింగ్‌ను తన లక్కీ చార్మ్‌గా అభివర్ణించిన మృణాల్.. ప్రస్తుతం తాను నటిగా ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ఒకరకంగా ఆయనే కారణమని చెప్పుకొచ్చారు. కెరీర్ ప్రారంభంలో రణ్‌వీర్‌తో కలిసి ఓ హెయిర్ బ్రాండ్ కమర్షియల్ యాడ్‌లో నటించినట్లు గుర్తు చేసుకున్నారు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె.. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన కెరీర్‌లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. రణ్‌వీర్ సింగ్‌ను తన లక్కీ చార్మ్‌గా అభివర్ణించిన మృణాల్.. ప్రస్తుతం తాను నటిగా ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ఒకరకంగా ఆయనే కారణమని చెప్పుకొచ్చారు. కెరీర్ ప్రారంభంలో రణ్‌వీర్‌తో కలిసి ఓ హెయిర్ బ్రాండ్ కమర్షియల్ యాడ్‌లో నటించినట్లు గుర్తు చేసుకున్నారు.ఆ ప్రకటన ద్వారా తనకు మంచి గుర్తింపు లభించిందని, ఆ తర్వాత సినీ నిర్మాతలు తనను గుర్తించి సినిమా అవకాశాలు ఇవ్వడం మొదలుపెట్టారని వెల్లడించారు. అంతేకాకుండా రణ్‌వీర్ సింగ్ వ్యక్తిత్వంపై కూడా మృణాల్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఎంతో పాజిటివ్‌గా ఉంటారని, తన పనిపై అపారమైన అంకితభావం చూపిస్తారని అన్నారు. ప్రస్తుతం రణ్‌వీర్ అందుకుంటున్న విజయాల వెనుక ఆయన కష్టం, పట్టుదల ఉన్నాయని అభిప్రాయపడ్డారు.ఆ ప్రకటన ద్వారా తనకు మంచి గుర్తింపు లభించిందని, ఆ తర్వాత సినీ నిర్మాతలు తనను గుర్తించి సినిమా అవకాశాలు ఇవ్వడం మొదలుపెట్టారని వెల్లడించారు. అంతేకాకుండా రణ్‌వీర్ సింగ్ వ్యక్తిత్వంపై కూడా మృణాల్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఎంతో పాజిటివ్‌గా ఉంటారని, తన పనిపై అపారమైన అంకితభావం చూపిస్తారని అన్నారు. ప్రస్తుతం రణ్‌వీర్ అందుకుంటున్న విజయాల వెనుక ఆయన కష్టం, పట్టుదల ఉన్నాయని అభిప్రాయపడ్డారు.ఇక రణ్‌వీర్ నటించిన 'ధురంధర్ 2' సినిమా గురించి మాట్లాడుతూ ఆయన నటనను ప్రత్యేకంగా ప్రశంసించారు. సినిమా చూస్తున్నంతసేపు తనకు రణ్‌వీర్ సింగ్ కనిపించలేదని, కేవలం హమ్జా అనే పాత్ర మాత్రమే కనిపించిందని అన్నారు.

రామాయణ' షూటింగ్‌లో ఆ సంఘటన.. కన్నీళ్లు పెట్టుకున్న సాయి పల్లవి



రామాయణం ' సినిమా అద్భుతంగా ఆడుతోంది. దీపావళి కానుకగా నవంబర్ 05న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం కేవలం ఎనిమిది రోజుల్లోనే 1000 కోట్ల మార్కును దాటింది. ట్రెండ్ చూస్తుంటే ఈ సినిమా ఖచ్చితంగా 2000 కోట్ల మార్కును దాటుతుందని అంటున్నారు. రాముడిగా రణ్ బీర్ , సీతమ్మ పాత్రలో సాయి పల్లవిల నటన, విజువల్ ఎఫెక్ట్స్, అన్నిటికీ మించి రావణాసురుడి పాత్రలో యశ్ నటన రామాయణ సినిమాను బ్లాక్ బస్టర్ గా నిలిపాయి. అయితే సీతమ్మ పాత్రలో సాయ పల్లవి నటనకు కూడా విమర్శకుల ప్రశంసలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన సాయి పల్లవి సీతమ్మ పాత్రను ఎంతో అంకితభావంతో చేశానని చెప్పుకొచ్చారు. ఇదే క్రమంలో షూటింగ్ సమయంలో తాను కన్నీళ్లు పెట్టుకున్న ఒక సంఘటనను కూడా ఆమె గుర్తుచేసుకుంది. ' రామాయణం సినిమా సెట్ లో నా డైలాగ్ కోచ్ చేసిన పనికి నేను ఆశ్చర్యపోయాను. ఆమె వచ్చి జూ పూజించే ఓ పాత్రలో నన్ను చూసినప్పుడు బాగా ఎమోషనల్ అయింది. ఎదుట ఉన్నది ఆ పాత్రలో నటించిన నేనటన తర్వాత తనకు కన్నీళ్లు ఆగలేదని సాయిపల్లవి పేర్కొంది. "మీరు అసలు ఏం చేస్తున్నారు?' అని అడిగాను. ఆ క్షణమే ఆ పాత్ర ఎంతోమంది మనసులకు హత్తుకుంటుందని నాకు అర్థమైంది. ఇంతటి ప్రేమను పొందడం నా అదృష్టం' అని సాయిపల్లవి ఎమోషనల్ అయ్యింది.రవి దూబే, రణబీర్ కపూర్‌లతో కలిసి 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, సాయి పల్లవి సీతామాత పాత్ర పోషించడం గురించి మాట్లాడింది. 'నేను ఏ పాత్ర చేసినా, ఆ పాత్రకు నేను ఏమి ఇవ్వగలనో ఆలోచిస్తాను. కానీ సీతామాత వంటి పాత్ర పోషించడం ద్వారా నేను ఏమి పొందగలను? దీని నుండి నాకు ఎలాంటి జ్ఞానం లభిస్తుంది? అని ఆలోచించాను.ఈ సినిమా చేసే టప్పుడు చాలా అంకిత భావంతో, పారదర్శకంగా ఉండాలనుకున్నాను. నేను సీతామాతకు ప్రార్థన చేసి ముందుకు సాగాను' అని సాయి పల్లవి పేర్కొంది. నితేష్ తివారీ తెరకెక్కించిన రామాయణ సినిమాలో చాలా మంది స్టార్స్ నటించారు. సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారిచెప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. హన్స్ జిమ్మర్, ఏ ఆర్ రెహమాన్ సంయుక్తంగా ఈ సినిమాకు స్వరాలను సమకూర్చారు.

అల్లు అర్జున్- లోకేశ్ కనగరాజ్ సినిమా టైటిల్ అద్దిరిపోయిందిగా.



స్టో రీ ఏంటంటే?పుష్ప, పుష్ప 2 సినిమాలతో అల్లు అర్జున్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ప్రస్తుతం ఐకాన్ స్టార్ తో సినిమాలు చేసేందుకు స్టార్ దర్శకులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు బన్నీ. రాకా పేరుతో తెరకెక్కుతోన్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ లో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ సంస్థ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ లోనే బిజి బిజీగా ఉంటున్నారు బన్నీ. కాగా రాకా తర్వాత కోలీవుడ్ కే చెందిన స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్ లోనే మరో మూవీ చేస్తున్నాడు అల్లు అర్జున్. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన 2026 జనవరిలోనే వచ్చింది. అయితే సినిమా షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. కానీ సినిమా బ్యాక్‌గ్రౌండ్ వర్క్ బాగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో, సినిమా టైటిల్, జానర్‌కు సంబంధించిన సమాచారం ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.అల్లు అర్జున్- లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'ఏఏ 23' (వర్కింగ్ టైటిల్) సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దే పనిలో ఉన్నారు లోకేష్ కనగరాజ్. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారట. కాగా ఈ సినిమా గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో రూపొందనుందని, ఈ చిత్రానికి 'గ్యాంగ్ స్టార్' అనే టైటిల్‌ను మేకర్స్ పరిశీలిస్తున్నారని సమాచారం. అల్లు అర్జున్ రేంజ్ కు తగ్గట్టుగానే ఈ సినిమాలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని, ఇందుకోసం బన్నీ సరికొత్తగా మేకోవర్ కానున్నారని టాక్. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించనున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్ డేట్‌లు విడుదలయ్యే అవకాశం ఉందని అంటున్నారు.



చంద్రయాన్ సినిమా రివ్యూ.. వేణు ఉడుగుల చేసిన ప్రయోగం మెప్పించిందా..?

మంచిర్యాల దగ్గర్లోని మందమర్రి గ్రామంలో ఉండే నలుగురు కుర్రాళ్ల చుట్టూ ఈ స్టోరీ తిరుగుతుంది. వీళ్లకు చదువు, టెక్నాలజీ గురించి పెద్దగా ఏమీ తెలియదు కానీ, ఎలాగైనా సరే జాబిల్లి పైకి వెళ్లాలని ఒక పెద్ద టార్గెట్ పెట్టుకుంటారు. అందుకోసం తమకు తెలిసిన విచిత్రమైన ఐడియాలతో ఏకంగా ఒక రాకెట్ తయారు చేసే పనిలో పడతారు. ఇళ్లలో ఉండే ప్రెజర్ కుక్కర్లు, మోటార్ సైకిల్ టైర్లు లాంటివి వాడి వీళ్లు చేసే ప్రయోగాలు చూసి ఊరి జనాలు పిచ్చోళ్లు అనుకుని నవ్వుకుంటారు. చుట్టుపక్కల వాళ్లు విమర్శిస్తున్నా పట్టించుకోకుండా ఈ నలుగురు పడ్డ కష్టాలు ఏంటి? ఇంతకీ వీళ్ల మూన్ మిషన్ సక్సెస్ అయిందా లేదా? అనేది సిల్వర్ స్క్రీన్ మీద చూడాల్సిందే.కథనం:ఒక మారుమూల పల్లెటూరి కుర్రాళ్లు ఏకంగా స్పేస్‌లోకి వెళ్లాలని కలలు కనడం, దాన్ని ఒక ఫన్ వేలో చెప్పాలనుకున్న పాయింట్ వినడానికి చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. దర్శకుడు శ్రీనాథ్ చంద్రశేఖర్ తీసుకున్న ఈ బేసిక్ ఐడియాకు కచ్చితంగా మంచి మార్కులు వేయొచ్చు. కానీ ఈ సింగిల్ పాయింట్‌ను పట్టుకుని రెండు గంటలకు పైగా ప్రేక్షకుడిని కూర్చోబెట్టడంలో ఆయన తడబాటు స్పష్టంగా కనిపిస్తుంది. ఫస్ట్ హాఫ్ అంతా ఆ కుర్రాళ్ల అమాయకత్వం, రాకెట్ కోసం వాళ్లు చేసే పిచ్చి పిచ్చి పనులతో సరదాగా టైమ్ పాస్ అయిపోతుంది. ఊరి జనాలు వీళ్లను చూసి సెటైర్లు వేయడం, వీళ్లు దాన్ని సీరియస్ గా తీసుకుని చేసే తంటాలు భలే నవ్విస్తాయి.కానీ అసలు సమస్య అంతా సెకండ్ హాఫ్‌లోనే స్టార్ట్ అవుతుంది. ఫస్ట్ హాఫ్‌లో ఉన్న ఆ జోష్ నెమ్మదిగా తగ్గిపోయి, సీన్లు బాగా సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. ఒక దశలో కథ ముందుకు వెళ్లక రిపీటెడ్‌గా అనిపిస్తుంది. ఫీలింగ్ కలిగించారు.టెక్నికల్ టీం:హర్ష ప్రవీణ్ ఇచ్చిన మ్యూజిక్ సినిమా మూడ్‌కు తగ్గట్టుగా ఓకే అనిపిస్తుంది. శ్రీనివాస బి కెమెరా వర్క్ మందమర్రి గ్రామాన్ని, అక్కడి పచ్చదనాన్ని చాలా రియలిస్టిక్‌గా ఫ్రేమ్స్‌లో బంధించింది. పుల్లారావు దాసరి ఎడిటింగ్ వర్క్ మీద ఇంకాస్త ఫోకస్ పెట్టి సెకండ్ హాఫ్‌లో కొన్ని సీన్లకు కత్తెర వేసుంటే సినిమా మరింత గ్రిప్పింగ్‌గా ఉండేది. సింబా స్క్రీన్ స్టోరీస్ వాళ్ల కథకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టి క్వాలిటీ ఔట్ పుట్ ఇచ్చారు.



మాయలేడి సినిమా రివ్యూ.. కన్ఫ్యూజింగ్ స్టోరీ మెప్పించిందా లేదా..?

మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించే మాస్టర్ క్రిష్ (రాకేష్ వర్రె). అతనికి ఎదుటివారికి సాయం చేసే గుణం ఉన్న ఆశా (మధుమిత సర్కార్) పరిచయం అవుతుంది. ఆమె మంచితనం చూసి ఫ్లాట్ అయిపోయిన హీరో, మెల్లిగా ఆమెతో ప్రేమలో పడతాడు. తీరా ఆమెకు దగ్గరయ్యాక క్రిష్‌కు ఓ షాకింగ్ నిజం తెలుస్తుంది. తనతో ఉన్నది సాఫ్ట్ క్యారెక్టర్ ఆశా కాదని, మాస్ అండ్ రఫ్ ఆటిట్యూడ్ ఉన్న ఆమె కవల స్టోరీ ఎలాంటి మలుపులు తీసుకుంది అనేది సిల్వర్ స్క్రీన్ మీద చూడాల్సిందే.కథనం:ఈ కథ వినగానే మనకు వెంటనే విక్రమ్ బ్లాక్ బస్టర్ 'అపరిచితుడు' సినిమా గుర్తుకు రావడం ఖాయం. ఒక రకంగా చెప్పాలంటే దానికి ఇది ఫీమేల్ వెర్షన్ అని అనుకోవచ్చు. అపరిచితుడు, చంద్రముఖి లాంటి హిట్ సినిమాల స్ఫూర్తితో దర్శకుడు ప్రిశంకర్ ఈ స్టోరీ లైన్ రాసుకున్నాడు. ఒక సీరియస్ పాయింట్‌కు కామెడీని జోడించి చెప్పడంలో డైరెక్టర్ ఉంటుంది. చిన్నతనంలో జరిగిన ఓ ఘోర ప్రమాదంలో తల్లిదండ్రులు చనిపోవడం, ఆ డిప్రెషన్ నుంచి హీరోయిన్‌లో 'మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్' రావడం.. తనను ఇబ్బంది పెట్టిన వాళ్లపై ఆ రెండో క్యారెక్టర్ (రూప) ఇస్తాయి. కమెడియన్ సత్యతో ఫస్ట్ హాఫ్‌లో నవ్వించిన డైరెక్టర్, సెకండ్ హాఫ్‌ను మాత్రం కాస్త సీరియస్‌గా, స్లోగా నడిపించి కాస్త బోర్ కొట్టించాడు. ఇంకొన్ని బలమైన మలుపులు రాసుకుని ఉంటే ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మరో స్థాయిలో ఉండేది. అయినా సరే 'మాయలేడి' అనే పేరుకు మాత్రం స్క్రీన్ ప్లే పక్కాగా న్యాయం చేసింది.నటీనటులు:గత చిత్రాల్లో సీరియస్ రోల్స్ చేసిన రాకేష్ వర్రె, ఈ సినిమాలో ఒక రొమాంటిక్ బాయ్ లాగా తన లుక్, యాక్టింగ్ పూర్తిగా మార్చేశాడు. ఎమోషనల్ సీన్స్‌తో పాటు ముఖ్యంగా క్లైమాక్స్‌లో అతని నటన ఆకట్టుకుంటుంది. ఇక హీరోయిన్ మధుమిత సర్కార్ స్మార్ట్ పర్సనాలిటీ ఉన్న యువతిగా తన టాలెంట్ ఏంటో నిరూపించుకుంది. గ్లామర్‌గా కనిపిస్తూనే రెండు డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో జీవించేసింది. హాస్య నటుడు సత్య తనదైన పంచులతో నవ్వించాడు. తండ్రి పాత్రలో సురేష్ డీసెంట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వగా, హీరోయిన్ బాగోగులు చూసుకునే డాక్టర్ క్యారెక్టర్‌లో సీనియర్ నటి ఇంద్రజ తన అనుభవంతో మెప్పించింది. మిగిలిన సపోర్టింగ్ క్యాస్ట్ అంతా కథకు తగ్గట్లుగా నటించారు



ఓటీటీలో రీసెంట్ సూపర్ హిట్ 'గరివిడి లక్ష్మి

ఈ ఏడాది దసరాకు చాలా సినిమాలే వచ్చాయి. రజనీకాంత్ జైలర్ 2, విజయ్ దేవరకొండ రణబాలి వంటి పెద్ద సినిమాలతో పాటు అనుపమా పరమేశ్వరన్ క్రేజీ కల్యాణం, ఆనంది గరివిడి లక్ష్మి వంటి సినిమాలు కూడా ఆడియెన్స్ ను అలరించాయి. అయితే వీటిలో గరివిడి లక్ష్మి అందరి దృష్టిని ఆకర్షించింది. ఉత్తరాంధ్ర జానపద కళారూపమైన బుర్రకథకు ప్రాణం పోసిన దిగ్గజ కళాకారిణి రెడ్డి విజయలక్ష్మి (గరివిడి లక్ష్మి) జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. తెలుగమ్మాయి ఆనంది లీడ్ రోల్ లో నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా దసరా కానుకగా రిలీజైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. జైలర్ 2, రణబాలి వంటి స్టార్ హీరోల సినిమాలను తట్టుకుని మరీ మంచి కలెక్షన్లు రాబట్టింది. గౌరి నాయుడు జమ్ము తెరకెక్కించిన గరివిడి లక్ష్మి సినిమాలో ఆనంది టైటిల్ రోల్ పాత్రలో అద్భుతంఆ నటించింది. అలాగే ఆమెతల్లి పాత్రలో సీనియర్ హీరోయిన్ రాశి తన యాక్టింగ్ తో మెప్పించారు. వీరితో పాటు వీకే నరేశ్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గరివిడి లక్ష్మి ఓటీటీ స్ట్రీమింగ్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది.

బోదుప్పల్ క్రాంతి కాలనీలో ఘనంగా సదరు సయ్యాట





హైద్రాబాద్ నవంబర్ 14:బోదుప్పల్ మునిసిపల్ పరిదిలోని క్రాంతి కాలనీలో శ్రీ గోకులం యాదవ సంఘం ఆధ్వర్యంలో సదరు సయ్యాట ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా క్రాంతి కాలనీలో గోకులం యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మూడేతుల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతం ఒకే వేదికపై అలెగసం చేయడం, ఈ సదర్ 5వ సరి జరుపుకోవడం. అదృష్టం గా బావిస్తున్నాము.

బోదుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి కాలనీలో శ్రీ గోకులం యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించిన యాదవుల సదరు సయ్యాట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మాజీ డిప్యూటీ మేయర్లు స్రవంతి కిషోర్ గౌడ్, కొత్త రవి గౌడ్ పాల్గొన్నారు.అలాగే మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్ , గుర్రాల వెంకటేష్ యాదవ్ ,కొత్త చందర్ గౌడ్ , మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , యువజన నాయకులు బింగి యోగేష్ , ఉద్యమకారులు విజయ్ , కమిటీ వైస్ ప్రెసిడెంట్ తోకల కిశోర్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాటు నరేష్ యాదవ్, గడ్డ తిరుపతి యాదవ్, ట్రెజర్ బోలా ముకేష్, సారాజీ శ్రీనివాస్,ఇనగంటి రవి, విదూరూ యాదవ్, రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.

వీరితో పాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, ప్రముఖులు, యాదవ సంఘం పెద్దలు, యువకులు, మహిళలు మరియు యాదవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదరు సయ్యాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా యాదవుల ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆకాంక్షించారు.

కొల్చారం బీసీ హాస్టల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





- **నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

కొల్చారం, నవంబర్ 14 (ప్రజాబలం): ప్రతినిధి :భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పుర స్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. పిల్లల ంటే ఎంతో ఇష్టపడే నెహ్రూను చిన్నారులు ప్రే మగా 'చాచా నెహ్రూ' అని పిలుచుకు నేవారు. ఈ సందర్భంగా నాయకులు, రాజకీయ ప్రముఖులు చిన్నారులకు బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ నేటి బాలలే రేపటి పౌరులని గుర్తుచేశారు.మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగా లని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్య త్తుకు విద్య ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరపల్లి రాణి గోపి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు వనమాల రాణి, శ్రీధర్, నేరెళ్ల సత్యనారాయణ, కారోబార్ వడ్ల ప్రభాకర్, సురేష్, అలీ తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచొద్దు.. షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరవాలి!

- **40--50 రోజులంటూ కాలయాపన చేస్తే సహించేది లేదు.. ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాణిక్ రావు హెచ్చరిక**





జహీరాబాద్, నవంబరు 14 ప్రజా బలం ప్రతినిధి: చెరుకు రైతుల జీవితాలతో చెలగాటమాడొద్దని, కొత్తూరు ఓంకార్ షుగర్ ఫ్యాక్టరీని తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభానికి మరో 40 నుంచి 50 రోజులు పడుతుందన్న అధికారుల సమాధానంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం కొత్తూరు-బి గ్రామంలోని ఓంకార్ షుగర్ ఫ్యాక్టరీని పార్టీ నాయకులు, చెరుకు రైతులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ప్రారంభానికి మరో 40 నుంచి 50 రోజులు పడుతుందని జనరల్ మేనేజర్, అధికారులు తెలపడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో చెరుకు దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, ఫ్యాక్టరీ ప్రారంభంలో జాప్యం జరిగితే చెరుకు ఎండిపోయి బరువు తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది మాదిరిగా ఈసారి కూడా ఆలస్యం చేసి రైతులను నష్టాల్లోకి నెట్టవద్దన్నారు. మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెంటనే క్రషింగ్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గతంలో పనిచేసిన స్థానిక కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి, కలెక్టర్ తక్షణమే స్పందించి ఫ్యాక్టరీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు గడువుల హామీలు కాకుండా తక్షణ పరిష్కారం కావాలని, రైతుల ప్రయోజనాల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్లు విజయ్ కుమార్, పెంటారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, రవీందర్, వెంకటేశం, సంజీవ్ రెడ్డి, నర్సింలు, కొత్తూరు సర్పంచ్ మహాదేవి మల్లికార్జున్, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ ఒంటరి ఆడబిడ్డలకు వయోవృద్ధులకుశుభవార్త,మర్పల్లిలో నూతన పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 14(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం తెలంగాణ శాసనసభాపతిస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పథకంలో భాగంగా నూతనంగా మంజూరైన పెన్షన్ల లబ్ధిదారులకు ఈ నెల 17వ తేదీ మంగళవారం ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేయనున్నారు. ఈకార్యక్ర కమానికి వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్వయంగా ప్రొసీ డింగ్స్ కాపీలను అందజేయనున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని ఆకుల రాజేందర్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలి పారు.నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధి దారులు కార్యక్రమానికి హాజరుకావాలని ఆ యన కోరారు. ముఖ్యంగా కార్యక్రమానికి కాం గ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు కాం గ్రె స్ పార్టీకుటుంబ సభ్యులు అందరు పా ల్గొని కా ర్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

బాలల హక్కుల పరిరక్షణకు సమష్టి కృషి చేయాలి

- **జిల్లా సంక్షేమ అధికారి శారద**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14: బాలల హక్కులను పరిరక్షిస్తూ ప్రతి చిన్నారికి విద్య, వైద్యం, పోషకాహారం, రక్షణతో పాటు సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి శారద అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బహదూర్‌పల్లిలోని ఆన్సర్ కుటుంబం చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న బాలల వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శారద మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, బాలలపై జరిగే హింస, వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బాలల రక్షణ కోసం ఏర్పాటు చేసిన 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలల హక్కులను గౌరవిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు.

వివిధ బాలల సంరక్షణ సంస్థలకు చెందిన చిన్నారులు నృత్యాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. అనంతరం చిన్నారులు, అధికారులు కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి, సభ్యులు రామ్‌మోహన్, నాగజయశ్రీ, కుత్బుల్లాపూర్ సీడీపీఓ రేణుక, అల్వాల్ సీడీపీఓ స్వాతి, ఆన్సర్ కుటుంబం చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యరావు, దుండిగల్ ఎస్సై సరళ, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, సాధన సంస్థ ప్రతినిధులు, వివిధ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

- **బాలల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ప్రత్యేక చొరవ**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14: బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ నెల 16న ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో సాధారణ ప్రజావాణి జరిగే ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయనున్నారు. ఈ వేదికపై చిన్నారులు తమ విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి వినతిపత్రాలు సమర్పించవచ్చు.

బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, వేధింపులు, దోపిడీ వంటి సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు.

బాలల సంక్షేమం, సంరక్షణ, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమ ఆహ్వానం

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా : ఆదివారం, తేదీ 15.11.2026 రోజున తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహా, చేతుల మీదుగా నూతన 'చేయూత' పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది.వేదిక: శ్రీరామ్ ఫంక్షన్ హాల్, బొర్పట్లపల్లి, మండలాలు: అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్ఈ కార్యక్రమానికి అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, (యన్ యస్ యు ఐ)యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు మరియు పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని....



ఇట్లు,
వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
క్యాంపు కార్యాలయం సంగారెడ్డి...

ప్రజాబలం ప్రతినిధి నవంబర్ -14 ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: వేములవాడ పోలీసులు



వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులతో పాటు ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, శుభకార్యాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా వారిని వేధించినా, అవమానించినా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో మాజీ కౌన్సిలర్ రాచకొండ ప్రదీప్ గౌడ్

- కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఒకటే జెండా.

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :అందోల్ నియోజకవర్గం జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాలం ముగియడంతో ఆ పదవిపై అందరి దృష్టిపడింది. అందోల్ జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పీఠం అందోల్ గ్రామానికి ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ చైర్మన్ పదవి,వైస్ చైర్మన్ పీఠం రెండు జోగిపేట కైవసం చేసుకున్నారు. అందోల్ -జోగిపేట మున్సిపాలిటీ ఏర్పడిన నుంచి ఇప్పటివరకు వైస్ చైర్మన్ పదవి అందోల్ గ్రామానికి ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ చైర్మన్, వైస్ చైర్మన్ ,రెండు పీఠాలు జోగిపేట కే దక్కాయి. అందోల్ గ్రామ ప్రజలు వైస్ చైర్మన్ పీఠం జోగిపేటకు పోయిన నుంచి చాలా బాధలో ఉన్నామని వారు అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం అందోల్ కి ఇస్తే అందోల్ గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తపరుస్తారని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకున్నా ఒకటే జెండా పార్టీ కోసం పని చేసిన వ్యక్తి రాచకొండ ప్రదీప్ గౌడ్, అని అన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు, ప్రజా సమస్యలు తెలుసుకునే వ్యక్తి రాచకొండ ప్రదీప్ గౌడ్, అని ఇక్కడ గ్రామ ప్రజలు వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే మాకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకునే వ్యక్తి అని ఇక్కడ ప్రజలు అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా పెద్ద మనసు చేసుకొని అందోల్ కు వైస్ చైర్మన్ పీఠం దక్కనందుకు మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం అందోల్ గ్రామానికి కట్టబెడితే అందోల్ ప్రజలు సంతోషంగా ఉంటామని గ్రామ ప్రజలు అన్నారు.



క్రీడాలో గెలిచినా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన



- బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, బాడిశ నాగరమేష్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14తాడ్వాయి :తాడ్వాయి మండలం తాడ్వాయి గ్రామంలో వానవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా వారు శ్రీ భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా జిల్లాస్థాయి క్రీడలలో జిల్లా వ్యాప్తంగా ఆటల పోటీలు జరిపించడం జరిగింది ఈ ఆటల పోటీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ పోటీలో 15 టీంలు పాల్గొనగా అందులో ఫస్ట్ ప్రైస్ కాకారం గెలుపొందిందిసెకండ్ ప్రైజ్ ఏటూరునాగారం గెలుపొందడం జరిగింది అలాగే తాడ్వాయి హాస్టల్ విద్యార్థులు బాలికలకు కూడా పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగింది
ఈ సందర్భంగా నాగ రమేష్ మాట్లాడుతూ బిర్సా ముండా జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన ఎన్నో త్యాగాలను, భావితరాలను గురించి చేశారని ఆయన కష్ట ఫలితమే నేటి ఆదివాసీల జీవనాధారం అయిందని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను గౌరవించి పాటించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ సభ్యులు, సంతోష్, మహేష్, రూప భద్రయ్య,పుల్లారావు, నవీన్, రమేష్, నితిన్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు

వన సంరక్షణ సమితి సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..

- అటవీ వనరులతో జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలి
- నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14 : వన సంరక్షణ సమితి సభ్యులు అడవుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించడంతో పాటు, వివిధ జీవనోపాధి మార్గాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వావలంబన సాధించాలని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు.వారి ఆధ్వర్యంలో వన సంరక్షణ సమితి సభ్యులు, అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి క్షేత్రస్థాయి సాంకేతిక ఆవిష్కరణల వినియోగం, జీవనోపాధుల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. వన సంరక్షణ సమితి సభ్యులు అడవులను కాపాడటంతో పాటు, అందుబాటులో ఉన్న అటవీ వనరులను చట్టబద్ధంగా, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలను వినియోగించుకుంటూ స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తుల ఆధారంగా స్వయం ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.వన సంరక్షణ సమితి సభ్యులు కేవలం అడవుల పరిరక్షణకే పరిమితం కాకుండా, జీవనోపాధి మార్గాలను అందిపుచ్చుకొని తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది సభ్యులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ, మార్గదర్శకత్వం అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.వన సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే స్థిరమైన అటవీ పరిరక్షణ సాధ్యమవుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి అటవీ క్షేత్ర అధికారి యల్లయ్య, తల్లాడ అటవీ క్షేత్ర అధికారి ఉమా, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు రాహుల్ ప్రకాష్, జోగేంద్ర పాత్ర, దివ్యాన్ష, అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

'రాహుల్ గ్లోబల్ లీడర్'

- భారత్ సమ్మిట్ భారతదేశ ప్రయోజనాల కన్నా, రాహుల్ గాంధీకే అధికప్రాధాన్యానిచ్చింది.
- కాంగ్రెస్ తన సొంత రాజకీయ కథనాన్ని ప్రచారం చేసుకోవడానికి ఒక అంతర్జాతీయ సమావేశాన్ని వినియోగించుకుంది
- ముఖ్యమంత్రి రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాల వైపు ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు.
- తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్



హైదరాబాద్, నవంబర్ 14: స్వదేశంలో విశ్వసనీయమైన రాజకీయ నాయకుడిగా నిలదొక్కుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అంతర్జాతీయ రాజనీతిజ్ఞుడిగా ప్రదర్శించేందుకు, 70 దేశాలకు చెందిన సుమారు 110 మంది రాజకీయ నాయకులు హాజరైన రెండు రోజుల భారత్ సమ్మిట్‌ను కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఒక నిస్సహాయ ప్రయత్నంగా వాడుకుంటున్నాయని ఆరోపిస్తూ, తెలంగాణ బీజేపీ శనివారం దానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది.తీవ్రమైన పదజాలంతో కూడిన ఒక ప్రకటనలో, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి. సుభాష్, తమ వంశపారంపర్య నాయకుడిని పదేపదే పునరుజ్జీవింపజేయడానికి కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలను ఎగతాళి చేశారు. భారత్ సమ్మిట్ భారతదేశ ప్రయోజనాల కన్నా, రాహుల్ గాంధీకి ఒక అంతర్జాతీయ రాజకీయ ప్రతిబింబాన్ని సృష్టించడం కోసమే ఎక్కువగా జరిగిందని ఆయన ఆరోపించారు."దేశంలో రాహుల్ గాంధీని విజయవంతంగా ప్రారంభించలేకపోయాక, పునఃప్రారంభించడం లోనూ కాంగ్రెస్ విఫలమైంది. ఇప్పుడు ఆయన్ని ఒక నూతన ప్రపంచ క్రమాన్ని రూపొందించగల ప్రపంచ దార్శనికుడిగా చిత్రీకరించాలని చూస్తోంది. ఒక నాయకుడు తన సొంత దేశం కోసం ఒక నమ్మకమైన దార్శనికతను ప్రదర్శించడంలో విఫలమైతే, నూతన ప్రపంచ క్రమం గురించి బోధించడానికి ఆయనకు ఏ విశ్వసనీయత ఉంటుంది? దీనిని 'భారత్ సమ్మిట్' అని పిలిచినంత మాత్రాన దీని అజెండా దానంతట అదే భారత్‌కు అనుకూలమైనది అయిపోదు," అని సుభాష్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్న రాజకీయ శక్తులను ఆయన ప్రశ్నించారు. ఈ సదస్సుకు మద్దతు ఇస్తున్న వారిలో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఉందని ఆయన ఎత్తి చూపారు. ఆయన ప్రకారం, కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలకు ద్వంద్వ రాజకీయ అజెండా ఉన్నట్లు కనిపిస్తోంది: ఒకవైపు రాహుల్ గాంధీని అంతర్జాతీయ నాయకుడిగా చిత్రీకరిస్తూనే, మరోవైపు కీలకమైన ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ఎన్నికల అవకాశాలను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి."ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ తన రాజకీయ ప్రాసంగికతను దాదాపుగా కోల్పోయింది, అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పట్టును నిలుపుకోవడానికి పోరాడుతోంది. యూపీ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ కోసం ఒక అనుకూలమైన రాజకీయ అవగాహనను కుదర్చడానికి, అంతర్జాతీయ వేదికను సృష్టించడానికి ఈ సదస్సు కూడా ఒక ప్రయత్నమేనా? జాగ్రత్తగా ప్రదర్శించబడిన రాజకీయ ప్రదర్శనలతో భారత ప్రజలు ఆకట్టుకోబడరు," అని ఆయన నొక్కి చెప్పారు.పాల్గొంటున్న పలు రాజకీయ సంస్థల సైద్ధాంతిక అనుబంధాల గురించి టెలివిజన్ నివేదికలను ప్రస్తావిస్తూ, నివేదించబడిన పాల్గొనేవారిలో గణనీయమైన సంఖ్యలో వామపక్ష, సోషలిస్ట్ రాజకీయ వర్గాలకు చెందిన వారుగా కనిపిస్తున్నారని సుభాష్ అన్నారు. భారతదేశ జాతీయ ప్రాధాన్యతలకు ఇటువంటి సభ యొక్క ప్రాసంగికతను ఆయన ప్రశ్నించారు. భారత్ సాధించిన విజయాలు, ఆకాంక్షలు, పెరుగుతున్న ప్రపంచ స్థాయిని ప్రదర్శించడం కంటే, కాంగ్రెస్ తన సొంత రాజకీయ కథనాన్ని ప్రచారం చేసుకోవడానికి ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.ముఖ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రజల తీవ్ర సమస్యలను పరిష్కరించడానికి బదులుగా ముఖ్యమంత్రి రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాల వైపు ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని సుభాష్ ఆరోపించారు. రాజకీయ ఫిరాయింపుదారుడిగా తాను అభివర్ణించిన రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి కాంగ్రెస్ హైకమాండ్ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఈ సదస్సును వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు."రెండు రోజుల అంతర్జాతీయ సమావేశం రాహుల్ గాంధీకి ప్రపంచవ్యాప్త గుర్తింపును ఇవ్వగలదని కాంగ్రెస్, దాని నాయకత్వం భావిస్తూ ఉండవచ్చు. కానీ రాజకీయ నాయకత్వం అనేది ముందుచూపు, పనితీరు, ప్రజా విశ్వసనీయత ద్వారా లభిస్తుంది తప్ప, జాగ్రత్తగా ఏర్పాటు చేసిన ఫోటో అవకాశాలు, అంతర్జాతీయ అతిథుల జాబితాల ద్వారా కాదు," అని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని అంతకంతకూ కోల్పోతోందని, దాని పతనమవుతున్న దశను ఆపడానికి ఇటువంటి రాజకీయ ఎత్తుగడలు ఏమాత్రం ఉపయోగపడవని సుభాష్ మరింతగా నొక్కి చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై ఓటర్లు నానాటికీ నిరాశ చెందుతున్నారని, రాజకీయ ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు."భారత్ సదస్సు కాంగ్రెస్ ప్రచార ఆశయాలకు ఉపయోగపడవచ్చు, కానీ దాని రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చలేదు. నాయకత్వం, పరిపాలన, జవాబుదారీతనానికి అంతర్జాతీయ సమావేశం గానీ, కృత్రిమంగా సృష్టించుకున్న ప్రపంచ ప్రతిష్ఠ గానీ ప్రత్యామ్నాయం కాలేవు," అని ఆయన పేర్కొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి

- పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే గ్రామ బాలల సభల ప్రధాన లక్ష్యం
- జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఝా. ప్రేమలత



చిన్నబోయినపల్లి :జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీరాజ్ & గ్రామాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభల్లో భాగంగా జిల్లా బాలల పరి విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నబోయినపల్లి మరియు శివపురం గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ బాలల సభలకు జిల్లా సం క్షేమ అధికారి శ్రీమతి ఝా. ప్రేమలత ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లలకు స్నేహపూర్వకమైన గ్రామాలను నిర్మించడమే ఈ గ్రామ బాలల సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బాలల సంరక్షణ, పోషణ, విద్య, ఆరోగ్యం మరియు వారి హక్కుల పరిరక్షణకు గ్రామస్థాయి నుంచే సమిష్టి కృషి అవసరమని తెలిపారు. బాలలకు ఎలాంటి వివక్ష, హింస, వేధింపులు లేని సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.చిన్నబోయినపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ నాగార్జున మాట్లాడుతూ, బాలల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను గ్రామంలో కల్పిస్తూ, వారు ఉన్నతంగా ఎదిగేందుకు అనుకూలమైన వాతావరణాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.శివపురం గ్రామ సర్పంచ్ శ్రీమతి జక్కు సరోజన మాట్లాడుతూ, బాలల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే వారి విద్య, ఆరోగ్యం, భద్రత మరియు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాలలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేలా గ్రామస్థులందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం గత సంవత్సరం నుండి ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాని కారణంగా శివపురం గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామంగా" తీర్మానించి ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ, చిన్నారులు సురక్షిత స్పర్శ (గుడ్ టచ్), అసురక్షిత స్పర్శ (బ్యాడ్ టచ్) మధ్య తేడాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని, తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా ఆపద, వేధింపులు లేదా బాలల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు భయపడకుండా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు.
ఈ గ్రామ బాలల సభలకు రెండు గ్రామ పంచాయతీల కార్యదర్శులు అధ్యక్షత వహించారు. అనంతరం చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల మరియు గోగుపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను అధికారులు అభినందించారు.
ఈ కార్యక్రమాల్లో రెండు గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వేరో చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన

● గుండాల రఘు రాజేంద్రప్రసాద్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14ములుగు: ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు వాల్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం స్వేరో విద్యార్థి విభాగం వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సాయి మరియు సీనియర్ నాయకులు గుండాల రఘు రాజేంద్రప్రసాద్ గార్ల ఆధ్వర్యంలో ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ స్వేరో అంటే జ్ఞానం ఆరోగ్యం అని అర్థం సోషల్ వెల్ఫేర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద బహుజన విద్యార్థులు ఈనెల 23వ తేదీన కాళోజి కలక్షేత్రంలో హనుమకొండలో నిర్వహించే స్వేరో ఆత్మీయ సభను సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని స్వేరో 2012 అక్టోబర్ 22న ప్రారంభమైనదని ఇప్పటికీ ఈనెల 22 వరకు స్వేరో స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా స్వేరో ఆత్మీయ సమ్మేళన సభను స్వేరో పూర్వ విద్యార్థులు నిర్వహిస్తున్నారని విద్యార్థులకు విదేశాలలో చదువుకునే విద్యార్థులకు స్వేరో ఆధ్వర్యంలో ఎంతో సహాయ సహకారాలు అందించిన చరిత్ర స్వేరో విద్యార్థులకు ఉన్నదని 23న ప్రతిజ్ఞ దివాస్ నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వేరో చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ముంజల అన్నారు ఈనెల 23న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు కాళోజి కలక్షేత్రంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని గతంలో గురుకులాల కార్యదర్శిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పనిచేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు సహాయ సహకారాలు అందజేశారు అటువంటి మేధావి ఐపీఎస్ అధికారి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్వేరో నాయకులకు పిలుపునిచ్చారు

గిగ్ కార్మికులకు సామాజిక భద్రత..భరోసా కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం..





● గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ప్రారంభించిన రాహుల్ గాంధీ

శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి) నవంబర్ 14 : తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, వారి సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ లోని జయభేరి గ్రౌండ్స్‌లో ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ ఈ బోర్డును ప్రారంభించారు.. ఈ చట్టం ద్వారా గిగ్ కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య భద్రత కల్పించనున్నారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మరణించిన డెలివరీ కార్మికులు సందీప్, శ్యామ్ కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు.అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 14 :శ్రీమతి మంత్రి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు సూచనల మేరకు, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన మండలంలోని శంకరాజుపల్లి, ముళ్లకట్ట, రాంపూర్ (అగ్రహార్) గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా శంకరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జూడి సత్యనారాయణ, రాంపూర్ (అగ్రహార్) గ్రామ అధ్యక్షులుగా సొనప కిరణ్, ముళ్లకట్ట గ్రామ అధ్యక్షులుగా గడిగ అరుణాచలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుగ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం లక్ష్యంగా నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు హాజరై నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంచలింగాల్ పాఠశాలలో ఘనంగా జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు పండగ సంబరాలు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 14(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం పంచలింగాల్ శనివారం నాడు పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి చిన్నారి కల నెరవేరేలనీ చిన్నారులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు రాబోయే తరాల భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుంది అలాంటి పిల్లలు శ్రమించకుండా కార్మికులుగా ఉండ కుండా యోధులుగా మనమే మార్చి తీర్చిదిద్దాలి బాలల చిరునవ్వే మన సమాజానికి వెలుగు వారు చదువుకొని ఎదిగే ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలి పిల్లలే దేశ భవిష్యత్తు వారి కలలే మన దేశ అభివృద్ధి పిల్లల దేశ భవిష్యత్తు వారి విద్య ఆరోగ్యం సంతోషం మన సమాజానికి మన దేశానికి అతిపెద్ద సంపదనవభారత నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప దర్శనీయకుడు స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ప్రధానమంత్రి భారతరత్న పండిత్ జవహర్లాల్ నెహ్రూ అని తెలిపారు ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ బి మహేందర్, ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్, గ్రామ సెక్రెటరీ సంపూర్ణ, అంగన్వాడి టీచర్ శోభ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ బి శేఖర్, బాగ య్య, సంగయ్య,పేరెంట్స్ విద్యార్థులు సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలి

● వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఆనంద్



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14: జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ ఆదేశించారు. జిల్లాలోని వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, క్షయవ్యాధి నివారణ, మలేరియా, డెంగ్యూ నియంత్రణ, బాలల ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు, కుటుంబ సంక్షేమం, పల్లె దవాఖానాలు, ఆరోగ్య గుర్తింపు కార్డుల నమోదు, ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచార నమోదు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్షించారు.

ప్రతి కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత సంబంధిత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. కేవలం రికార్డుల్లో పురోగతి చూపించడం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవంగా వైద్య సేవలు అందుతున్నాయా లేదా అన్నది నిరంతరం పరిశీలించాలని సూచించారు.ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందులు, టీకాల లభ్యత, రికార్డుల నిర్వహణ, అధిక ప్రమాదంలో ఉన్న గర్భిణుల పర్యవేక్షణ, తదుపరి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన వారి జాబితాల నవీకరణలో నిర్లక్ష్యం వహిం చరాదని హెచ్చరించారు.పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే, పనులను ఆలస్యం చేసే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి వైద్యాధికారి తమ పరిధిలోని ఆరోగ్య కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో చొరవ చూపాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే శాఖ ప్రధాన లక్ష్యమని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించబోమని డాక్టర్ కె. ఆనంద్ స్పష్టం చేశారు.

ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్

● ప్రైవేట్ పాఠశాలలోనూ ఫీజు రాయితీ కార్యక్రమం అభినందనీయం : విద్యావేత్త రవికాంత్





ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 14:విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమం అభినందనీయమని విద్యావేత్త రవికాంత్ అన్నారు. విద్యార్థులకు లభిస్తున్న ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.యూనివర్సల్ విద్యాలయంలో శనివారం గత విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తరగతుల్లో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చెల్లించిన ఫీజులో 50 శాతం తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహం అందించడం మంచి పరిణామ మన్నారు. ప్రభుత్వం కూడా చేయలేని విధంగా యూనివర్సల్ విద్యాలయం యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల కోసం కష్టపడి పనీ చేసి పాఠశాలను అభివృద్ధి చెయ్యటానికి కృషి చేసిన రోహిణి, సిరి, నాగమణి లను యాజమాన్యం సన్మానిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.కే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,పి ఇ టి నాగి,ఉపాధ్యాయులు యాకుబ్, రవి, మనీషా, బీజాన్, రాము, ప్రమీల, రమేష్, రోహిణి, సిరి, నాగమణి, జాన్ పాషా, రమ్య, హేమ, లావణ్య, సమత, అరుణ, రమ,ఝాన్సీ, కృష్ణవేణి, గీత,కుమారి తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా స్వీట్స్ తినిపించిపిల్లలే నా ప్రాణం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి



14 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలే నా ప్రాణం పిల్లల భవిష్యత్తు నా లక్ష్యం అంటూ తెలిపారు పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి చిన్నారి కల నెరవేరాలి చిన్నారులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు రాబోయే తరాల భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుంది అలాంటి పిల్లలు శ్రమించకుండా కార్మికులుగా కాకుండా యోధులుగా మనమే తీర్చిదిద్దాలి బాలల చిరునవ్వే మన సమాజానికి వెలుగు వారు చదువుకొని ఎదిగే ఉజ్వల భవిష్యత్తు మనం ఇవ్వాలి పిల్లలే దేశ భవిష్యత్తు వారి కలలే మన దేశం అభివృద్ధి పిల్లల దేశ భవిష్యత్తు వారి విద్య ఆరోగ్యం సంతోషం మన సమాజానికి మన దేశానికి అతిపెద్ద సంపద అని ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ కొండల్ రెడ్డి తెలిపారు


వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్

జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజుబాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన కొండేష్పల్లి మన్నే సుధాకర్ యాదవ్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలే నా ప్రాణం పిల్లల భవిష్యత్తు నా లక్ష్యం అంటూ అనేక విద్యార్థులకు ట్రస్టులకు చిల్డ్రన్స్‌ఆశ్రమాలకు మావంతు కృషి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటాము అని మన్నే సుధాకర్ యాదవ్ తెలిపారు పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి చిన్నారి కల నెరవేరాలి చిన్నారులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు రాబోయే తరాల భవిష్యత్తు నేటి బాలులపై ఆధారపడి ఉంటుంది అలాంటి పిల్లలు శ్రమించకుండా కార్మికులుగా కాకుండా యోధులుగా మనమే తీర్చిదిద్దాలి బాలల చిరునవే మన సమాజానికి వెలుగు వారు చదువుకొని ఎదిగే ఉజ్వల భవిష్యత్తు మనం ఇవ్వాలి పిల్లలే దేశ భవిష్యత్తు వారి కలలే మన దేశం అభివృద్ధి పిల్లల దేశ భవిష్యత్తు వారి విద్య ఆరోగ్యం సంతోషం మన సమాజానికి మన దేశానికి అతిపెద్ద సంపద అని కొండేష్పల్లిమన్నే సుధాకర్ యాదవ్ తెలిపారు

వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న కేఎస్ఆర్టీసీ బస్సు ముగ్గురికి గాయాలు.. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు







జహీరాబాద్, నవంబర్ 14 ప్రజాబలం ప్రతినిధి: జహీరాబాద్ మండలంలోని చిరాగ్ పల్లి సమీపంలో కేఎస్ఆర్టీసీ బస్సు, వాటర్ ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి బసవకల్యాణ్ వైపు వెళ్తున్న కేఎస్ఆర్టీసీ బస్సు చిరాగ్ పల్లి సమీపానికి చేరుకుంది. అదే సమయంలో ఆర్ఆర్ ఇన్నోవేటివ్ కంపెనీకి చెందిన బోర్‌వెల్ వద్ద నీటిని నింపుకున్న వాటర్ ట్యాంకర్ హైవేపైకి వస్తుండగా బస్సు పక్కభాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు ఎడమవైపు భాగం దెబ్బతింది. ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 12 ఏళ్ల మహ్మద్ సాద్ అహ్మద్‌కు ఎడమ కంటి సమీపంలో, అజర్‌కు కుడికాలుకు గాయాలయ్యాయి. ముబీనా అహ్మద్ షేక్‌కు ఎడమ చెంప సమీపంలో స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న చిరాగ్‌పల్లి ఎస్సై వినయ్‌కుమార్ ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

మునగనూరులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు బీజేపీ పోరాటం ఫలించింది



- మిగిలిన భూమికి కూడా పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి
- భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

రంగారెడ్డి జిల్లా నవంబర్ 14;మునగనూరులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు బీజేపీ పోరాటం ఫలించిందని మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయాంజల్ మున్సిపాలిటీ ప్రస్తుత తొర్రూరు డివిజన్ పరిధిలోని మునగనూరులో సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న విషయాన్ని మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.
దీనిపై స్పందించిన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రభుత్వ భూములను కాపాడేందుకు బీజేపీ శ్రేణులతో కలిసి నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేయడంతో పాటు రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ భూ ములు భూ బకాసురుల కబ్జాలకు గురికాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.
బీజేపీ నిరంతర పోరాటం ఫలితంగా ప్రభుత్వంలో చలనం వచ్చి సదరు భూమి చుట్టూ కొంత మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం. అయితే ఇంకా పూర్తి స్థాయిలో కంచె ఏర్పాటు చేయలేదు. మిగిలిన భూమికి కూడా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి 12 ఎకరాల ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా నడుస్తుంటే, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నడుస్తోందని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్న భూ బకాసురులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రభుత్వ భూములు, వాటి సర్వే నంబర్లు ఎక్కడికీ పోవు.. మాయమవ్వవు. ఈరోజు అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినంత మాత్రాన అవి శాశ్వతంగా సొంతమైపోవు.రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేప ట్టిన వారు ఎవరైనా సరే చట్టప్రకారం కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్ చర్యలు
తప్పవని హెచ్చరించారు.

- 12 ఎకరాల ప్రభుత్వ భూమి పేదల సంక్షేమానికి ఉపయోగపడాలి!

మునగనూరులోని 12 ఎకరాల ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో పరిరక్షించి ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తామని తెలిపారు. ఆ భూమిలో ఆసుపత్రి, పార్క్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన () కింద మోడీ టవర్స్ నిర్మించి పేదలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు, సొంత ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే అర్హులైన మీడియా మిత్రులకు కూడా ఇళ్ల కేటాయింపులో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.ప్రభుత్వ భూములు భూ బకాసురుల ఆస్తులు కావు.. అవి ప్రజల ఆస్తులు. వాటిని కాపాడి పేద ప్రజల సంక్షేమానికి వినియోగించడమే బీజేపీ లక్ష్యం. మునగనూరులోని 12 ఎకరాల ప్రభుత్వ భూమికి పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసే వరకు, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకునే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, పాపయ్య గౌడ్, కొత్త రామ్ రెడ్డి, బాచిగాళ్ళ రమేష్, తూళ్ల నరసింహ గౌడ్, కందాల బల్దేవ్ రెడ్డి, అర్జున్ గౌడ్, కారడి అనిల్, నోముల కార్తిక్ గౌడ్, కొంతం బల్ రెడ్డి, అడ్వకేట్ వీణ, యంజాల శ్రీనివాస్ రెడ్డి, నందగిరి సురేష్, కొలన్ రవీందర్ రెడ్డి, ఆరేని నాగరాజు, జ్ఞానేశ్వర్ చారీ, రాజేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్లైవేటు ఆసుపత్రుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- ఆరోగ్య కార్యక్రమాల అమలుపై రాష్ట్ర సంచాలకుడి సమీక్ష
- అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14: జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు, జిల్లా కార్యక్రమ అధికారులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులతో విడివిడిగా సమీక్ష నిర్వహించి ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, లక్ష్యాల సాధన, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మాతా, శిశు ఆరోగ్యం, కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, అసంక్రమిత వ్యాధుల నివారణ, చిన్నారుల ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాలు, క్షయ, కుష్ఠు వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించాలని సూచించారు.
అనంతరం వైద్య సంస్థల నమోదు, నిర్వహణ చట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం, వైద్య గర్భస్రావాల చట్టం, అద్దె గర్భధారణ నియంత్రణ చట్టాల అమలుపై ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రైవేటు ఆసుపత్రులు, వైద్యశాలలు, ఇతర వైద్య సంస్థల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఆనంద్, జిల్లా కార్యక్రమ అధికారులు వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతికి సంబంధించిన వివరాలను రాష్ట్ర సంచాలకుడికి వివరించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు మిషన్లు

- 700 మంది మహిళలకు ప్రయోజనం.. 210 మందికి కుట్టు మిషన్ల పంపిణీ





జహీరాబాద్, నవంబర్ 14 ప్రజాబలం ప్రతినిధి: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాధికారత లక్ష్యంగా వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ (వికాస్) సంస్థ ఆధ్వర్యంలో కోల్ ఇండియా ఆర్థిక సహకారంతో శనివారం పాస్తాపూర్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో మహిళా సాధికారత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 700 మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చగా, వారిలో 210 మందికి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వీటి ద్వారా మహిళలు ఇంటి వద్దనే ఉపాధి పొందుతూ కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. రాంచంద్రారెడ్డి, విశిష్ట అతిథిగా సంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలకు నైపుణ్య శిక్షణతో పాటు స్వయం ఉపాధికి అవసరమైన పరికరాలు అందించడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం వికాస్ సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమంలో వికాస్ చైర్మన్ కె. లక్ష్మారెడ్డి, ట్రస్టీలు ఆర్. నరసింహారెడ్డి, పి. సుగుణాకర్ రావు, జహీరాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కె. శిరీష, ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. రాంచంద్రారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ జి. అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గారూ.. సిరిసిల్ల బస్టాండ్‌కు ఓసారి రండి!

- అధికారుల తెలివితక్కువతనంతో అడబిడ్డల పరువు ఎలా బజారున పడిందో చూడండి!
- ప్రత్యామ్నాయం చూపకుండానే మరుగుదొడ్ల కూల్చివేత.. ప్రయాణికులపై అధికారుల నిర్లక్ష్యం
- ఆకాశాన్నంటేలా మొబైల్ టాయిలెట్ నిచ్చెన.. ఎక్కలేక ఆరుబయటే విసర్జిస్తున్న వృద్ధులు
- పక్కనే మహిళల రాకపోకలు.. 'స్వచ్ఛ సిరిసిల్ల' నినాదం నీటిమూటలేనా





రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 14 (ప్రజాఫలం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్‌లో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే బస్టాండ్ ఆవరణలో మంచిగా ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలలను అధికారులు హడావుడిగా కూల్చివేయడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

ముందుచూపు లేని అధికారుల తీరు

సరికొత్తగా నిర్మిస్తున్నామనే సాకుతో, బాగున్న పాత మూత్రశాలలను అధికారులు నేలమట్టం చేశారు. అయితే, నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రయాణికుల కనీస అవసరాలను తీర్చేందుకు సరైన ఏర్పాట్లు చేయడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. ఏదైనా నిర్మాణం చేపట్టే ముందే ప్రత్యామ్నాయ వసతులు కల్పించాలన్న కనీస ఆలోచన లేకుండా అధికారులు వ్యవహరించడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు.

మొబైల్ టాయిలెట్ ఎక్కాలంటే గగనమే

తాత్కాలిక అవసరాల కోసం బస్టాండ్ పక్కన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఒక మొబైల్ టాయిలెట్ వ్యాన్‌ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. కానీ, దానికి ఉన్న నిచ్చెన చాలా ఎత్తుగా, ఇరుకుగా ఉండటంతో సాధారణ ప్రయాణికులే కాకుండా వృద్ధులు, దివ్యాంగులు దానిపైకి ఎక్కలేని దుస్థితి నెలకొంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు వృద్ధులు, ప్రయాణికులు మొబైల్ టాయిలెట్ ఎక్కలేక ఆ పక్కనే బహిరంగంగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తోంది.

ఆడబిడ్డల పరువు బజారున.. తలదించుకుంటున్న సిరిసిల్ల

బహిరంగ మూత్ర విసర్జన జరుగుతున్న ప్రాంతానికి అతి సమీపంలోనే బస్సుల కోసం వేచి ఉండే మహిళా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. పక్కనే మహిళలు వెళ్తున్నా, ఆరుబయట విసర్జన చేయాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి ఏర్పడటంతో ఆడబిడ్డలు తీవ్ర అసౌకర్యానికి, అవమానానికి గురవుతున్నారు.ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం 'స్వచ్ఛ సిరిసిల్ల' అని గోడలపై పెద్ద పెద్ద అక్షరాలతో రాతలు రాస్తే సరిపోదు, ఆచరణలో ఉండాలి అని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సిగ్గుమాలిన దృశ్యాలు చూసి సిరిసిల్ల ప్రజలు తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అధికారులకు చీమకుట్టినట్లైనా లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలి

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నూతన మూత్రశాలల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, అప్పటివరకు వృద్ధులు, మహిళలు సులభంగా వినియోగించుకునేలా భూమిపైనే తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేసి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని సిరిసిల్ల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

21 మండలాల్లో ఒక్కటేనా? - పంట ఎండిన చోట కరవు కానరాలేదా?

హైదరాబాద్:ఎల్‌నినో ప్రభావం, విద్యుత్ కోతల సమస్యలతో మెదక్ జిల్లాలో ఈ ఏడాది వందలాది ఎకరాల్లో పంట పొలాలు పెద్ద ఎత్తున ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటించింది. ఇందులో పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిన మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరవు ప్రాంతంగా ప్రకటించడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు.కరవు ప్రాంతంగా ఒక్క మండలం మాత్రమేనా?మెదక్ జిల్లాలో మొత్తం 21 మండలాలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం పరిశ్రమలు ఉన్న మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరవు మండలంగా ప్రకటించడంపై మెదక్ జిల్లాలో తీవ్ర చర్చ జరుగుతుంది. సర్కారు నిర్ణయంతో జిల్లాలోని మిగతా మండలాల రైతులకు అన్యాయం చేసినట్లు అవుతుందని వివిధ ప్రజా సంఘాల నాయకులు, రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ మండలాలను కూడా కరవు



మండలాలుగా ప్రకటించాలని కర్షకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు వివిధ మండలాల రైతులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు ఆందోళన బాట పట్టడంతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. పరిశ్రమలు ఉన్న మనోహరాబాద్ మండలాన్ని కరవు జాబితాలో చేర్చి, పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన మిగిలిన 20 మండలాలను విస్మరించడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటల నష్టం, వర్షాభావ పరిస్థితులను సమగ్ర ంగా పరిశీలించి, మిగతా 20 మండలాలను కూడా కరవు ప్రాంతాలుగా ప్రకటించాలని రైతు లు డిమాండ్ చేస్తున్నారు. కరవు మండలాల ఎంపిక ప్రక్రియపై అన్నదాతలు జిల్లా వ్యవసా య శాఖ అధికారి దేవ్ కుమార్‌ను వివరణ కోరగా, ఆయన మరోలా బదులిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా అందే సమాచారంతో పాటు పలు శాస్త్రీయ అంశాలను పరిగణనలోకి తీసుకుని మనోహరాబాద్ మండలాన్ని కరవు మండల ంగా ఎంపిక చేసింది. ప్రధానంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడం, ఖరీఫ్ సీజన్‌లో సాగు విస్తీర్ణం తక్కువగా నమోదు కావడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని మనోహరాబాద్ మండలాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించడం జరిగింది. - దేవ్‌కు మార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారివరికి బదులుగా ఈ సాగు చేయాలిమెదక్ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్న మనోహరాబాద్‌ను ఎలా కరవు మండలంగా గుర్తించారని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో పూర్తి స్థాయిలో వ్యవసాయంపై ఆధారపడి, తీవ్ర వర్షాభావంతో పంటలు నష్టపోయిన ఇతర మండలాలను విస్మరించడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు క్షేత్రస్థాయి నివేదికలు, వర్షపాత గణాంకాల ఆధార ంగానే కరవు మండలాల ఎంపిక జరిగిందని అధికారులు చెబుతున్నారు.ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అం దువల్ల రైతులు నీరు ఎక్కువగా అవసరమయ్యే వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటలైన మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచిస్తున్నారు. తద్వారా పెట్టుబడి నష్టాలను తగ్గించుకోవచ్చని భరోసా ఇస్తున్నారు.

కేసీఆర్ పెనుముప్పు నుంచి రక్షించారు..



హైదరాబాద్:కవితను పార్టీ నుంచి బహిష్కరించినందుకు కేసీఆర్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దుర్మార్గమైన దోపిడీ, పెనుముప్పు నుంచి రక్షించారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సౌజన్యంతో పాంచజన్యం ఎజెండాతో టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారు, ఆధారాలు ప్రజల ముందు బయటపెడతానన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికార పక్షం దోపిడీ నిరంతరంగా సాగుతోంది. ఎన్ని కేసులు పెట్టినా, ఇబ్బంది పెట్టినా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.అధికార పక్షంపై దోపిడీ చేయాల్సిన కవిత... బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నారు. తండ్రి కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్ రావును విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ కు నాలుగో అనుబంధ సంస్థగా టీఆర్ఎస్, రేవంత్ రక్షణ సేనగా పనిచేస్తోంది. కేటీఆర్, హరీశ్ రావుపై నిత్యం గళమెత్తుతున్న టీఆర్ఎస్... కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థ కాకపోతే మరేమిటి..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూలాన్ని మరిచిపోయారు



హైదరాబాద్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఇతర బీఆర్ ఎస్ నాయకులతో కలిసి వికారాబాద్ పరిధిలోని మూసీ ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా గొప్పగా చెబుతున్నరు.. మూసీని సుందరీకరణ చేస్తానని, మూసీలోకి మురికినీళ్లు రాకుండా చేస్తానని గత రెండు సంవత్సరాల నుంచి వింటూనే ఉన్నామని అన్నారు.. 50 వేల కోట్ల రూపాయలు పెట్టి మూసీని బాగు చేస్తాననే మాట మాట్లాడుతున్నడు.. మూసీ అనే ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఖచ్చితంగా వికారాబాద్‌ను గుర్తు చేసుకుంటం. వికారాబాద్‌లో పుట్టిన మూసీ కలుషితమైపోయి కిందంతా మురికినీళ్లు పారుతున్నయని మాట్లాడుతున్న సందర్భంలో వికారాబాద్‌లో ఉన్న రిపేర్ చేయాల్సిన బాధ్యత ఉందని.. ఉన్నవాళ్లు కానీ, ముఖ్యమంత్రి ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎందుకు ఆలోచించడం లేదని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.

ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్య - నివారించేందుకు కూడళ్ల విస్తరణ!

హైదరాబాద్:ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమ స్యలను తగ్గించే లక్ష్యంతో సైబరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ (సీఎంసీ) కూడళ్ల విస్తరణకు శ్రీకారం చుట్టింది. అధిక ట్రాఫిక్ ఉన్న కూడళ్లను గుర్తించి ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ఫ్రీ లెఫ్ట్, లేన్ మార్కింగ్, ట్రాఫిక్ సిగ్నళ్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను చేపడుతోంది. సంబంధిత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కమిషనర్ జి.సృజన ఆదేశించడంతో ఇంజినీరి ంగ్ విభాగం ఈ ప్రక్రియను ప్రారంభించింది. 6 నెలల్లో పనులు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది.శాస్త్రీయంగా గచ్చిబౌలి కూడలి అభివృద్ధినగరంలో అత్యంత రద్దీగా ఉండే కూడళ్లలో గచ్చిబౌలి ఒకటి. రోడ్లను వెడల్పు చేసినా, ఫ్లైఓవర్లు నిర్మించినా ఈ కూడలి వద్ద రద్దీ తగ్గటం లేదు. ఈ నేపథ్యంలో కూడలిని



శాస్త్రీయంగా అభివృద్ధి చేయడానికి సీఎంసీ ఇంజినీరింగ్ విభాగం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రధాన మార్గాన్ని డివైడర్లతో వేరు చేస్తూ, ఫ్రీ లెఫ్ట్ రోడ్డును అభివృద్ధి చేసి ఇండికేటర్ల ద్వారా ఫ్రీ లెఫ్ట్ బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కూడళ్ల వద్ద బస్సులు, ఆటోలు ఆగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోనున్నారు. పనులు టెండర్ దశలో ఉన్నాయని అధికారులు చెబుతు న్నారు.వరద నిల్వకుండా ప్రణాళి కలుగచ్చిబౌలి, ఖజాగూడ మైండ్‌స్పేస్ కూడళ్ల మధ్య ఉన్న బయో డైవర్సిటీ జంక్షన్‌ను 'టీ' చౌరస్తాగా అభివృద్ధి చేసి ఫ్రీ లెఫ్ట్?, సూచిక బోర్డుల ఏర్పాటుతో పాటు వరద నిల్వకుండా అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. బీహెచ్ఈఎల్జాతీయ రహదారి-65పై ఉన్న ఈ కూడలి వద్ద ఫ్లైఓవర్ నిర్మించినప్పటికీ, రద్దీ తలెత్తుతోంది. వివిధ రహదారులపై వాహనాల సైన్‌బోర్డులు, లేన్ మార్కింగ్‌లు, డివైడర్లను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో ఐదు కూడళ్లలోనూహైదరాబాద్?లోని కుత్బుల్లాపూర్, జేఎన్‌టీయూ, నర్సాపూర్ కూడళ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రక్రియ ప్రస్తుతం టెండరు దశలో ఉంది. కోకాపేట్, నల్లగండ్ల కూడళ్లలో పనులు పురోగతిలో ఉన్నాయి. మొదటి దశలోని 8 కూడళ్ల పనులు పూర్తికాకముందే రెండో దశ కూడళ్ల అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను పూర్తి చేసి టెండర్లు పిలుస్తామని క్రమ ంగా 72 చౌరస్తాలను ట్రాఫిక్ సమస్యలు లేకుం డా తీర్చిదిద్దుతామని సీఎంసీ వెల్లడించింది.

ఓయూలో యువ మేధస్సు - 88 బృందాలతో 'అన్వేషణ్-2026' సదస్సు

హైదరాబాద్ :ఉస్మానియా విశ్వవిద్యాలయం మరో అరుదైన ఘట్టానికి వేదికైంది. యువ విద్యార్థుల్లోని పరిశోధనా ప్రతిభను వెలికితీసేం దుకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివ ర్సిటీస్ సహకారంతో నిర్వహిస్తున్న 'అన్వేషణ్-2026' ఘనంగా జరిగింది. ఈ సదస్సులో దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన యువ శాస్త్రవే త్తలు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శిం చారు. సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.మరో అరుదైన ఘట్టానికి వేదికగా ఓయూ క్యాంపస్‌విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే అరుదైన ఆవిష్కరణ ప్రదర్శనకు ఉస్మానియా యూనివర్సిటీ వేదికైంది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అన్వేషణ్-2026' సౌత్ జోన్ సదస్సు ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రదర్శన కార్యక్రమానికి దక్షిణ భారత్‌లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళం, తమిళనాడు నుంచి 88 బృందాల్లో 234 మంది విద్యార్థులు తమ పరిశోధన ప్రాజెక్టులను



ప్రదర్శించారు. బేసిక్ సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, ఇంటర్ డిసిప్లీనరీ, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్, హెల్త్ సైన్సెస్‌లో ప్రాజెక్టులను ప్రదర్శించారు.మేం ఉమెన్? సేఫ్టీ స్మార్ట్? వాచ్? కనుగొన్నాం. చిన్న పిల్లలు, కాలేజీ అమ్మాయిలు, ప్రతి ఒక్కరూ ఎలాంటి నెట్?వర్క్? లేకుండా ఈ వాచ్?ను యాక్సెస్? చేసుకోవచ్చు. వాచ్?లో ఉన్న ఒక బటన్? నొక్కితే చాలు దగ్గరలోని పోలీస్? స్టేషన్?కు, తల్లిదండ్రులకు వారు ఎక్కడున్నారో సమాచారం వెళుతుంది. - విద్యార్థిని ఆధునిక సాంకేతికతతో సరికొత్త పరికరాల ఆవిష్కరణ ఆయా విభాగాల కు చెందిన విద్యార్థులు సమస్యలకు పరిష్కారా లు చూపేలా వీటిని రూపొంది ంచారు. మేధస్సుకు పదును పెట్టి సాంకేతికతను వినియోగించు కొని సరికొత్త పరికరాలను ఆవిష్కరించారు. వాటిని పీపీటీ రూపంలో న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. ఏ తరహా సమస్యకు తమ ఆవిష్కరణ పరిష్కారం చూపుతుంది. తాము దానిని ఎలా రూపొందించాము. అనే వివరాలను వివరిస్తున్నారు. ఇదే క్రమంలో న్యాయనిర్ణేతలు సైతం విద్యార్థుల ఆవిష్కరణలపై సూచనలు, సలహాలు అందించారు.మోకాళ్ల నొప్పులతో మెట్లు ఎక్కేవారికి రక్షణ కవచంవిద్యార్థి దశలోని ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిన వీరు ఆయా రంగాల్లోని సమస్యలు గుర్తించి వాటికి పరిష్కారం చూపేలా ప్రత్యేక పరికరాలు రూపొందించారు. వాటిల్లో మోకాళ్ల నొప్పులతో మెట్లు ఎక్కేవారికి రక్షణ కవచంతో పాటు శీతల పానీయాల్లో మత్తుమందును కనిపెట్టే కోడిగుడ్డు పెంకు, ఆసుపత్రుల్లోని బయో వ్యర్థాలను వేరు చేసే చెయ్యి ఇలాంటి వినూత్న ఆవిష్కరణను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ప్రయోగాత్మకంగా వీటిని పరిశీలించిన అనంతరం వాటి ప్రాముఖ్యతలను వివరిస్తున్నారు.పంట పొలంలోకి జంతువులు వచ్చి దూరితే, పంట నాశనం అవుతుంది. ఇలా కాకుండా ఉండేందుకు ఇప్పటి వరకు చాలా మంది దీనిపై ఆవిష్కరణలు చేశారు. మేం ఈ సమస్యకు డ్యుయల్ డిటెక్షన్ సిస్టమ్?ను కనుగొన్నాం. - విద్యార్థినిదక్షిణాది రాష్ట్రాల నుంచి 88 బృందాలుగా వచ్చిన విద్యార్థుల ఆవిష్కరణల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి బహుమానం అందిస్తారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విజేతలు జాతీయ స్థాయి అన్వేషణ్ సదస్సులో దక్షిణ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

పోచారంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై పోలీసుల దాడి.. వ్యాపారి అరెస్ట్



హైదరాబాద్:నగరంలో కల్తీ పాలు సరఫరా చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం పోచారంలోని పాల తయారీ కేంద్రంపై సోమవారం అధికారులతో కలిసి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భ ంగా భారీగా కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పాల వ్యాపారిని అరెస్ట్ చేశారు. పాల తయారీ కేంద్రంలోని యంత్రాలను సీజ్ చేశారు.పాల వ్యాపారిని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను వినియోగించి.. ఈ కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు తమ విచారణలో పాల వ్యాపారి వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఈ కల్తీ పాలను హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడని పోలీసులు చెప్పారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ నుంచి నీళ్లు ఎలా పోతున్నాయో చూడండి.



హైదరాబాద్ :కాంగ్రెస్ సర్కార్ పాలనలో తాగునీటి కష్టాలు ఎలా ఉన్నాయో తెలిపే దృశ్యాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రోజూ ఎక్కడో చోట వెలుగులోకి వస్తున్నాయని తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, నారాయణతో పాటు పలు జిల్లాల్లో తాగునీటి కోసం ప్రజలు రోడ్డెక్కిన ఘటనలు కనిపిస్తూనే ఉన్నాయి.ఇదిలా ఉంటే ఇప్పటికే సంగారెడ్డి పట్టణంలో పలు కాలనీల వాసులు తాగునీటి డ్రమ్ములు, ఖాళీ బిందెలతో వాటర్ ట్యాంకర్ల దగ్గర క్యూలైన్లు కట్టిన ఫొటోలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి. అయితే తాగునీటితో జనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మరోవైపు మిషన్ భగీరథ అధికారులు మాత్రం మిషన్ భగీరథ నీళ్లు వృథాగా పోతున్నా ఇవేవీ పట్టనట్టుగా చోద్యం చూస్తున్నారు.సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట నుంచి రాయపాడు మార్గంలో రోడ్డు పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ గేట్‌వాల్ నుంచి నీళ్లు లీకై భారీ ఎత్తున పైకి చిమ్ముతున్నాయి. మెయిన్ రోడ్డు వెంబడి నీటి సరఫరా పైప్ లైన్ నుంచి విచ్చలవిడిగా నీళ్లు వృథాగా పోతున్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంపై నెటిజన్లు, ప్రజలు మండిపడుతున్నారు. నీళ్లు వృథా చేస్తే సామాన్య ప్రజలకు జరిమానా విధిస్తారు కానీ ప్రభుత్వానికి ఎలాంటి రూల్స్ ఉండవా అంటూ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై ఫైర్ అవుతున్నారు.

జైళ్ల సంస్కరణల్లో మరో కీలక మైలురాయి - చర్లపల్లి కారాగారంలో ప్రభుత్వ ఐటీఐ

హైదరాబాద్ :ఖైదీల నైపుణ్యాభివృద్ధి, పునరావాసం దిశగా తెలంగాణ జైళ్ల శాఖ కీలక అడుగు వేసింది. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ను ఏర్పాటు చేసింది. జైళ్ల శాఖ పరిధిలో తొలిసారిగా ప్రభుత్వ ఐటీఐని ఏర్పాటు చేయడం విశేషం. దీని ద్వారా ఖైదీలు జైలు ప్రాంగణంలోనే గుర్తింపు పొందిన సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులను అభ్యసించే అవకాశం కలుగుతుంది. జైళ్లను కేవలం నిర్బంధ కేంద్రాలుగా కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, పునరావాస కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్న శాఖ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనం.భారత ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ కింద తొమ్మిది ప్రమాణాలకు అనుగుణమైన ట్రేడ్‌లకు



సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఒక్కో బ్యాచ్‌లో 200 మంది అభ్యర్థులకు శిక్షణ అందించేలా ప్రతిపాదించారు. ఆమోదం పొందిన కోర్సుల్లో ఫిట్టర్, పెయింటర్ (జనరల్), వీవింగ్ టెక్నీషియన్, వుడ్ వర్క్ టెక్నీషియన్, వెల్డర్, డ్రెస్ మేకింగ్, హౌస్ కీపర్, హార్టికల్చర్, ఫ్లోరికల్చర్ అండ్ ల్యాండ్‌స్కేపింగ్ ఉన్నాయి.జైళ్లో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటు నైపుణ్యాభివృద్ధి, పునరావాస కేంద్రాలుగా మార్చేందుకు ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని సీనియర్? ఐపీఎస్? అధికారి సౌమ్య మిశ్రా అన్నారు. ఇప్పటికే సుమారు 200 మంది ఖైదీలు ఐటీఐ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారని తెలిపారు. వివిధ కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ అందించేందుకు తొమ్మిది మంది నైపుణ్యం కలిగిన శిక్షకులు అందుబాటులో ఉన్నారన్నారు. కోర్సులు అభ్యసిం చేలా ప్రోత్సహిస్తాంఖైదీలలో విద్యాభివృ ద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ, ఇటీవల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ ఐఓఎస్) ద్వారా 78 మంది ఖైదీలు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని సౌమ్య మిశ్రా తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీతో ఎంఓయూ కుదుర్చుకున్న అనంతరం 70 మంది ఖైదీలు పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరారని వెల్లడించారు. విద్యార్హతలు పూర్తి చేసే ఆసక్తి కలిగిన ఖైదీలను ఐటీఐ కోర్సులు అభ్యసించేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. విద్యతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణను అనుసంధానం చేయడం ద్వారా ఖైదీలకు విడుదల అనంతరం ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. వారు నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన కలిగిన పౌరులుగా సమాజంలో తిరిగి స్థిరపడేందుకు దోహదపడుతుందని ఆమె వివరించారు.స్థిరమైన జీవనోపాధి అవకా శాలను కల్పించడంలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య కీలక పాత్ర పోషిస్తాయని శక్తి శాఖ కార్యదర్శి దాసరి హరిచందన పేర్కొన్నారు. కావాలని ఉపాధి శిక్షణ శాఖ సంచాలకులు ఎ.క్రాంతి వెస్లీ సూచించారు.

SWAMIYE SARANAM AYYAPPA

ॐ

SABARIMALA

PILGRIMAGE PACKAGE

Faith / Devotion / Peace

"A journey of faith to the abode of Lord Ayyappa"



HYD → KOCHI → HYD PACKAGE



- Flight (HYD → KOCHI → HYD)
- Hotel Stay (As per package)
- Local Transfers
- GuruvayoorTemple Visit

KOCHI DARSHANAM (WITH SABARIMALA)

HYD → TRIVENDRAM → HYD PACKAGE



- Flight (HYD → TRIVENDRAM → HYD)
- Hotel Stay (As per package)
- Local Transfers
- Padmanaba swamy Temple Visit

TRIVENDRAM DARSHANAM (WITH SABARIMALA)

HYD → MADURAI → HYD PACKAGE



- Flight (HYD → MADURAI → HYD)
- Hotel Stay (As per package)
- Local Transfers
- Meenakshi ammanTemple Visit

MADURAI DARSHANAM (WITH SABARIMALA)

Comfortable Travel | Best Hotels | Safe Transport | Experienced Team | Hassle-Free Bookings | Spiritual Journey

Plan A Trip Travels Services

St No : 8 , Habsiguda, HYD +91 99667 76080

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com